Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక



ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్

తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



సంపుటి : 26 | సంచిక : 144 | హైదరాబాద్ | గురువారం 16 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


## పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అధ్యక్షతన పార్టీ చేరికలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు హాజరయ్యారు.

### ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి

**పీర్జాదిగూడ, ఏప్రిల్ 15(ప్రజాతీర్పు) :**

కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ కొడే పోచయ్య, విద్యావేత్త ఆకుల మధుకర్ తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. అవసరమైతే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని గుర్తుచేసిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు. హైదరాబాద్‌లో భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మండిపడ్డారు. ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు సంవత్సరాలుగా సాగుతూనే ఉన్నాయని, కేంద్రం-రాష్ట్రాల మధ్య సమన్వయం లోపంతో అభివృద్ధి నిలిచిపోయిందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మళ్లీ బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూ దన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు,

- మిగతా 2వ పేజీలో



# రేవంత్ 'కీ'రోల్!

## సీఎం ఐడియాలకు అధిష్ఠానం ఫిదా

- జాతీయ స్థాయిలో పార్టీకి బలమైన వ్యూహకర్తగా..
- ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక నుంచి..
- ఇప్పుడు డీలిమిటేషన్ అంశంలో..
- హైబ్రిడ్ మోడల్ వెంటే జాతీయ కాంగ్రెస్
- జాతీయ రాజకీయాల్లో గోల్డెన్ పీరియడ్



ముఖ్యంగా గత రెండేళ్ల కాలంలో జరిగిన పరిణామాలు గమనిస్తే, పార్టీ విధాన నిర్ణయాల్లో ఆయన పాత్ర కీలకంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో రాజ్యాంగాన్ని మారుస్తారని చెప్పి ..బీజేపీని కంగారు పెట్టారు. తర్వాత ఉపరాష్ట్రపతి అభ్యర్థిని తానే ఏర్పాటు చేశారు. ఇప్పుడు డీలిమిటేషన్ అంశంలో.. ఉత్తరాదికి కోపం రాకుండా.. దక్షిణాది వాదన వినిపించేందుకు హైబ్రీడ్ మోడల్ ను తెరపైకి తెచ్చి చర్చ పెట్టారు. కాంగ్రెస్ పార్టీకి రేవంత్ వ్యూహాలు చాలా సమస్యలను పరిష్కరించేలా చేస్తున్నాయి.

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

రేవంత్‌రెడ్డి జాతీయ కాంగ్రెస్ పార్టీకి ఓ ఆశాదీపం. తెలంగాణలో కొడిగంటుకు పోయిన పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలకబాధ్యత నిర్వర్తించిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారారు. అంతేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డీలిమిటేషన్‌పై దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చిన హైబ్రీడ్ మోడల్ దేశవ్యాప్తంగా చర్చనీయాశంగా మారింది. దీనిపై పాజిటివ్.. నెగెటివ్ చర్చలు జరుగుతున్నాయి. డీలిమిటేషన్‌పై ఏం స్టాండ్ తీసుకోవాలో తెలియని స్థితిలో ఉన్న జాతీయ కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ సీఎం ప్రతిపాదించిన హైబ్రీడ్ మోడల్‌వెంటే వెళ్లాలని నిర్ణయించడం రేవంత్‌రెడ్డి విజయంగా చెప్పవచ్చు.

### జాతీయ స్థాయిలో గుర్తింపు..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కేవలం ఒక రాష్ట్ర స్థాయి నేతగా మాత్రమే కాకుండా, జాతీయ స్థాయిలో పార్టీకి ఒక బలమైన వ్యూహకర్తగా ఎదుగుతున్నారు. ముఖ్యంగా గత రెండేళ్ల కాలంలో జరిగిన పరిణామాలు గమనిస్తే, పార్టీ విధాన నిర్ణయాల్లో ఆయన పాత్ర కీలకంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో రాజ్యాంగాన్ని మారుస్తారని చెప్పి ..బీజేపీని కంగారు పెట్టారు. తర్వాత ఉపరాష్ట్రపతి అభ్యర్థిని తానే ఏర్పాటు చేశారు. ఇప్పుడు డీలిమిటేషన్ అంశంలో.. ఉత్తరాదికి కోపం రాకుండా.. దక్షిణాది వాదన వినిపించేందుకు హైబ్రీడ్ మోడల్ ను తెరపైకి తెచ్చి చర్చ పెట్టారు. కాంగ్రెస్ రేవంత్ వ్యూహాలు చాలా సమస్యలను పరిష్కరించేలా చేస్తున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడటంలో కాంగ్రెస్ పార్టీకి ఒక స్పష్టమైన , దూకుడుతో కూడిన ఎజెండాను రేవంత్ అందిస్తున్నారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, బీజేపీ అమలు చేస్తున్న ఎజెండాను ధీటుగా ఎదుర్కొనేలా రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో బీజేపీని నిలువరించడంలో ఆయన అనుసరిస్తున్న వ్యూహాలు ఏఐసీసీ పెద్దలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాయి. రేవంత్ రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన విషయంలో ప్రతిపాదించి హైబ్రీడ్ మోడల్ కాంగ్రెస్ పార్టీ అధికార విధానంగా ప్రచారం

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వే దేశానికే ఆదర్శం

### ఇదే స్ఫూర్తితో కేంద్రం నిర్వహించాలి.. ప్రధానమంత్రిని కోరిన రాష్ట్ర ప్రభుత్వం

- సామాజిక, ఆర్థిక, కుటుంబ సర్వే.. నిపుణుల కమిటీ నివేదిక విడుదల..
- పబ్లిక్ డొమైన్‌లో.. అసెంబ్లీలో చర్చించాక భవిష్యత్ కార్యాచరణ: పొన్నం
- సంఖ్యాబలంతో పునర్విభజన, మహిళా బిల్లు పెడుతున్నారని కేంద్రంపై ధ్వజం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, కుటుంబ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా సర్వే చేసి సామాజిక న్యాయం సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆయన విజ్ఞప్తి చేశారు. క్రీడలు, పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి(సీఎస్) రామకృష్ణారావు, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ప్రణాళికశాఖ

- మిగతా 2వ పేజీలో



విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని లక్షల రూపాయలు దోచుకున్న మోసగాళ్ల గ్యాంగ్‌ను జూబ్లీ హిల్స్ పోలీసులు ఛేదించారు. "ట్రివియల్ చాప్టర్" పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు కీలక సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## విదేశీ ఉద్యోగాల పేరుతో భారీ మోసం!

### ట్రివియల్ చాప్టర్' గ్యాంగ్ బట్టబయలు

### ఇద్దరు కీలక సభ్యులు అరెస్ట్

**రంగారెడ్డి, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**

పోలీసుల వివరాల ప్రకారం, ఈ గ్యాంగ్ గ్రీస్, రొమేనియా వంటి యూరోపియన్ దేశాల్లో మంచి జీతాలతో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి యువతను ఆకర్షించింది. ఒక్కో అభ్యర్థి నుంచి రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసింది. డబ్బులు తీసుకున్న తర్వాత నకిలీ ఆఫర్ లెటర్లు అందజేసి, అనంతరం బాధితులతో అన్ని రకాల కమ్యూనికేషన్‌ను నిలిపివేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మోసగాళ్లు ఇంస్ట్రా, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికలను వినియోగించి ఓ ప్రొఫెషనల్ ఓవర్సీస్ కన్సల్టెన్సీలా నటించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి అవసరమైన రిక్రూట్‌మెంట్ ఏజెంట్ లైసెన్స్ లేకపోయినా ఉన్నట్టు చూపిస్తూ ప్రజలను నమ్మించారు. నమ్మకం కలిగించేందుకు ఆన్‌లైన్ టెంప్లేట్లతో నకిలీ "వర్క్ ఆథరైజేషన్" లెటర్లు సృష్టించి బాధితులను మోసం చేసినట్లు విచారణలో బయటపడింది. ఈ కేసులో లంకా నిరూపమ (రూ7) వైస్ ప్రెసిడెంట్ (సౌత్ జోన్), మామిడి

- మిగతా 2వ పేజీలో



## దక్షిణాదికి అన్యాయం చేస్తే ఉద్యమమే

### నియోజకవర్గాల పునర్విభజనపై కేటీఆర్

హైదరాబాద్: దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే... అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో, చట్ట సవరణగానో మిగిలి పోదని, మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారి తీస్తుందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో భారాస వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, మూడేళ్ల కిందట తాము తీసుకున్న దృఢమైన నిర్ణయానికే కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై బుధవారం 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "దేశాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. జనాభా నియంత్రణతోపాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్నాయి. ఈ పునర్విభజనతో దక్షిణ రాష్ట్రాలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది

- మిగతా 2వ పేజీలో

# డబుల్ ధమాకాపై ఉత్కంఠ!



- దశాబ్దాల నాటి మహిళా రిజర్వేషన్ల కలకు తుదిరూపం
- నియోజకవర్గాల పునర్విభజనకు చరిత్రాత్మక అడుగు
- నేడు లోక్‌సభ ముందుకు మూడు ప్రధాన బిల్లులు
- రాజ్యాంగ సవరణ బిల్లుపైనే పీటముడి
- మూడింట రెండొంతుల మెజారిటీ సాధ్యమయ్యేనా?
- డీలిమిటేషన్‌పై మద్దతుకు ప్రతిపక్షాల ససేమిరా
- మహిళా రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ప్రకటన
- అన్ని రాష్ట్రాల్లో 50% సీట్ల పెంపు ఉంటుందన్న ప్రభుత్వం

దిల్లీ: రాజకీయ డబుల్ ధమాకాకు రంగం సిద్ధమైంది. దశాబ్దాల కల అయిన చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కసరత్తు చరిత్రాత్మక ఘట్టానికి చేరుకుంది. 2029 సార్వత్రిక ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్లను అమల్లోకి తేవడానికి వీలుగా కేంద్రం తీసుకొస్తున్న 3 బిల్లులు గురువారం ఉదయం 11 గంటలకు లోక్‌సభా ప్రవేశం చేయనున్నాయి. ఇందులో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతోపాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లు ఉన్నాయి. ఈ మూడింటిపై ఒక్కో సభలో 18 గంటలపాటు చర్చకు అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో ఒకటి రాజ్యాంగ సవరణ బిల్లు. మిగతా రెండూ చట్టపరమైన బిల్లులు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ

- మిగతా 2వ పేజీలో



# పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అధ్యక్షతన పార్టీ చేరికలు

(మొదటి పేజీ తరువాయి)

వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాష, జావీద్ ఖాన్, మాజీ మేయర్లు సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మీసాల కృష్ణ, కొండల్ రెడ్డి, శేఖర్, మాధవ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం, ఘట్కేసర్ నాయకులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ 'కీ'రోల్!

(మొదటి పేజీ తరువాయి)

పొందుతోంది. గతంలో కాంగ్రెస్‌లో ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే ఢిల్లీ నుండి ఆదేశాలు వచ్చేవి. కానీ ఇప్పుడు రేవంత్ విషయంలో పరిస్థితి మారింది. రేవంత్ ఇచ్చే సలహాలను, విశ్లేషణలను రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి నేతలు ఎంతో సీరియస్‌గా తీసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, ఇతర రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఆయనను స్టార్ క్యాంపెయినర్‌గా పంపుతుండటమే ఆయనకు పెరుగుతున్న ప్రాధాన్యతకు నిదర్శనం. ఇవన్నీ చూస్తుంటే ప్రస్తుతం రేవంత్ రెడ్డికి రాజకీయంగా అన్నీ కలిసొస్తున్న కాలం నడుస్తోంది. అటు రాష్ట్రంలో తిరుగులేని నాయకుడిగా ఎదగడం, ఇటు కేంద్రంలో మోదీ సర్కార్‌ను విమర్శించే గొంతుకగా మారడం ఆయనను జాతీయ స్థాయి నేతగా నిలబెట్టాయి. ప్రతిపక్షాల ఐక్యతలోనూ, బీజేపీ వ్యతిరేక కూటమిలోనూ ఆయన ఒక కీలకమైన థింక్ ట్యాంక్‌గా తన ముద్ర వేస్తున్నారు. పనితీరుతో కాంగ్రెస్ పార్టీకి ఒక బలమైన ఆస్తిగా మారారు. ఆయన రాజకీయ వ్యూహాలు భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లో మరిన్ని కీలక మార్పులకు దారితీసే అవకాశం కనిపిస్తోంది

# విదేశీ ఉద్యోగాల పేరుతో భారీ మోసం!

(మొదటి పేజీ తరువాయి)

అరుణ్ రాజ్ (ఏ8) రీజినల్ మేనేజర్ (తెలంగాణ)ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, ఈ కేసులో మరో 8 మంది పరారీలో ఉన్నారు. వీరిలో సంస్థ ఫౌండర్, సీఈఓ, వీసా విభాగాధిపతి కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఈ సంస్థ గతంలో ఇలాంటి మోసాలకు పాల్పడినట్లు రికార్డులు సూచిస్తున్నాయి. పోలీసులు నిరుద్యోగ యువతను అప్రమత్తంగా ఉండాలని, విదేశీ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసే ముందు సంబంధిత సంస్థలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అనేది తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.

# దక్షిణాదికి అన్యాయం చేస్తే ఉద్యమమే

(మొదటి పేజీ తరువాయి)

పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైన పార్లమెంటులో మా ప్రజల స్వరాన్ని, ప్రాతినిధ్యాన్ని అణచివేయాలని చూస్తే.. మేం నిశ్శబ్దంగా ఉండబోం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

### శ్రావణి మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి..

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి బీసీ బాలికల హాస్టల్‌లో 8వ తరగతి విద్యార్థిని శ్రావణి మరణించడం అత్యంత విషాదకరమని కేటీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఈ సంఘటనకు పూర్తి బాధ్యత విద్యాశాఖను కూడా పర్యవేక్షిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిదే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. 140 మందికి పైగా పిల్లలు కన్నుమూశారు. శ్రావణి మృతికి కారణమైన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం అందించాలి' అని డిమాండ్ చేశారు.

# భానుడి భగభగ!



కరీంనగర్ , ఏప్రిల్ 15 : ఉమ్మడి జిల్లాలో ఎండల తీవ్రత తో జనం విలవిల్లాడుతున్నారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపడంతో జనం బెంబెలెత్తిపోతున్నారు. గత నాలుగు రోజుల నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు 39 నుంచి 40 డిగ్రీలకు చేరుకోగా బుధవారం ఉదయం 11 గంటల వరకే కరీంనగర్ జిల్లాలో 42.8, జగిత్యాల జిల్లాలో 43.4, పెద్దపల్లి లో 42.7, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 42.8 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. ఏప్రిల్ రెండవ వారంలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే ఈనెలాఖరుల, మే మాసంలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుకుంటాయనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరో నాలుగైదు రోజులు ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల నుంచి 45 డిగ్రీల వరకు చేరుకుంటాయని, ఎండల తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి ఉదయం 10 తర్వాత బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. వారం రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వాతావరణశాఖ జిల్లాను ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ప్రజలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఎండల తీవ్రత విపరీతంగా పెరిగినందున ఉదయం 6 నుంచి 10 గంటల మధ్య పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకోవడం శ్రేయస్కరమని, ఆ తర్వాత 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావద్దని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలు, మండలాల్లో చలివేంద్రాల ఏర్పాటు, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లోనూ తాగునీరు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. తప్పనిసరి బయటకు రావలసి వస్తే తలపై టోపీ, పాగా, రుమాలు చుట్టుకోవాలని, ఏదైనా వస్త్రం ధరించాలని సూచించారు.ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో మధ్యాహ్నం రోడ్లపై జనసంచారం పూర్తిగా తగ్గిపోయి కర్ఫ్యూ వాతావరణం నెలకొంది.. నిత్యం రద్దీగా ఉండే కరీంనగర్ బస్టాండ్ రోడ్, తెలంగాణచౌక్, కమాన్చౌరస్తా, మార్కె ట్, టవర్సర్కిల్, మంకమ్మతోట, రాంనగర్, జ్యోతినగర్, కోర్టు చౌరస్తా, సివిల్ హాస్పిటల్ చౌరస్తాతో పాటు అన్ని రోడ్లలో జనం లేక వెలవెలబోయాయి. రాత్రి 7 గంటల వరకు 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడమే కాకుండా ఉదయం 7గంటల నుంచే వేడిగా వడగాల్పులు వీచడంతో ఓ వైపు ఎండల వేడిమి, మరోవైపు వేడిగాలితో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరో నాలుగైదు రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని, ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైబడి నమోదవుతాయని వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# డబుల్ ధమాకాపై ఉత్కంఠ!

(మొదటి పేజీ తరువాయి)

కావాలి. మిగతా రెండింటికీ సాధారణ మెజారిటీ సరిపోతుంది. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని చెబుతున్న ఇండియా కూటమి ఆ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని తెగేసి చెప్పడంతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదంపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 540 మంది సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే 360 మంది సభ్యుల మద్దతు అవసరం. అధికారిక ఎన్డీయే కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. మరో 68 మంది మద్దతు అవసరం. అది ఎలా సాధిస్తుందన్న ప్రశ్న ఉదయిస్తోంది. సభకు హాజరైన సభ్యుల్లో 2/3వ వంతు మెజారిటీ సాధిస్తే సరిపోతుంది. ఒకవేళ ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే ఆ మేరకు అధికార పక్షం బలం పెరిగినట్లవుతుంది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. రాజ్యాంగ సవరణ బిల్లును కచ్చితంగా ఓడిస్తామని, దేశమంతా రాజకీయ భూకంపానికి సిద్ధంగా ఉండాలని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. ఇండియా కూటమి సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. చిత్రంలో డీఎంకే నేత టి.ఆర్.బాలు, కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్

### విపక్షాల హెచ్చరికతో..

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో బుధవారం సాయంత్రం సమావేశమైన 21 ప్రతిపక్ష పార్టీలు తాము మహిళా రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతిస్తామని, అయితే కేంద్రం ప్రతిపాదించిన నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తామని ప్రకటించాయి. దీనికి బదులు ఇప్పుడున్న 543 లోక్‌సభ సీట్ల ఆధారంగానే 2029లో మహిళా రిజర్వేషన్లను అమల్లోకి తేవాలని డిమాండు చేశాయి. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణ, ఈశాన్య, వాయవ్య, చిన్న రాష్ట్రాలు భయంకరంగా నష్టపోతాయి కాబట్టి దాన్ని తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని రాహుల్ గాంధీ ప్రత్యేకంగా ప్రకటించారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ప్రతిపక్షాల మద్దతు కూడగట్టి రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి అవసరమైన 2/3వ వంతు మెజారిటీ కూడగట్టడం కష్టంగా కనిపిస్తోంది. అయితే ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం.. ఈ బిల్లులను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ముందుకెళ్తున్నారు. అనుకున్న మెజారిటీతో మూడు బిల్లులూ సభామోదం పొందడం ఖాయమని అధికార కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ బిల్లులను వ్యతిరేకిస్తే మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించిన అపకీర్తి ప్రతిపక్షాలకే వెళ్తుందని భాజపా నాయకులు పేర్కొంటున్నారు. బిల్లులను పార్లమెంటులో ఆమోదింపజేసి వెంటనే నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 సార్వత్రిక ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్న పట్టుదలతో ఉన్న ప్రధాని.. గత కొన్ని రోజులుగా ఈ అంశాన్ని ఒక ఉద్యమంలా ప్రజల ముందుకు తీసుకెళ్తున్నారు. ఎన్డీయేలో రెండో అతి పెద్ద భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బిల్లులను సమర్థిస్తూ అన్ని పార్టీలకు లేఖలు రాయడంతో పాటు మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఇండియా కూటమి ముఖ్యమంత్రులు స్టాలిన్, రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నీ మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలూ ఏకాభిప్రాయంతో ఉన్నప్పటికీ నియోజకవర్గాల పునర్విభజన ఎలా చేస్తారన్న దానిపైనే ప్రతిపక్షాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఎవరికీ నష్టం లేకుండా అన్ని రాష్ట్రాల్లోని సీట్లను 50% పెంచుతామని, దానివల్ల ప్రాంతాల మధ్య సమతౌల్యం దెబ్బతినకుండా యథాతథంగా కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం భరోసా ఇస్తోంది. బిల్లులపై సభలో చర్చ జరిగే సమయంలో దీనిపై స్పష్టత ఇవ్వనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. అందువల్ల దక్షిణాది రాష్ట్రాలూ దీన్ని వ్యతిరేకించే అవకాశం ఉండదని పేర్కొంటున్నాయి.

### వాటా చోరీ కానివ్వం: రాహుల్

దేశంలో మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలనుకుంటే 2026లో చేపట్టే కులగణన ఆధారంగా బీసీలకు భాగస్వామ్యం కల్పించాలని కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండు చేశారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేయకూడదని స్పష్టం చేశారు. లేదంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ప్రయత్నాలను ముందుకు సాగనివ్వబోమని తేల్చి చెప్పారు. డీలిమిటేషన్‌లో దక్షిణాది, ఈశాన్య, వాయవ్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగనివ్వబోమని స్పష్టం చేశారు. బుధవారం ఖర్గే నివాసంలో జరిగిన ప్రతిపక్ష నేతల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఒక వీడియో సందేశాన్ని రాహుల్ విడుదల చేశారు. 'కుల గణన ద్వారా దేశంలో వెనుకబడిన తరగతుల జనాభా ఎంతుందన్నది వారికి తెలిసిపోయింది. 50% ఉన్న వెనుకబడిన తరగతులకు మహిళా రిజర్వేషన్లలో వాటా లభించాల్సి ఉన్నా ప్రధానమంత్రి అబద్ధాలు చెబుతూ వారి వాటాను లాగేసుకుంటుకున్నారు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారి హక్కులను చోరీ చేయనివ్వం' అని స్పష్టం చేశారు. మహిళలకు చట్ట సభల్లో అమలు చేయనున్న 33శాతం కోటాలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఉప కోటా ఉండాలని బీఎస్పీ అధినేత మాయావతి డిమాండు చేశారు.

### డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా ఓటేస్తాం: మల్లికార్జున ఖర్గే

పార్లమెంటులో డీలిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఓటేయబోతున్నాయని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. బుధవారం ఢిల్లీలోని ఖర్గే నివాసంలో విపక్ష కూటమి నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి 21 పార్టీల నేతలు హాజరయ్యారు. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించిన అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడారు. 'మేమంతా మహిళా రిజర్వేషన్ల చట్టానికి అనుకూలంగా ఉన్నాం. కానీ ప్రభుత్వం దీనికి అనుబంధంగా సవరణలు తేనున్న విధానంపట్ల మాకు అభ్యంతరాలున్నాయి. ఇది రాజకీయ ప్రేరేపిత చర్య. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకుని ప్రతిపక్షాలను అణచివేయడానికి ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తోంది. అందువల్ల డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాలని అంతా ఒక నిర్ణయానికి వచ్చాం. అయితే మేం మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు. జనాభా లెక్కల సేకరణ పూర్తి కాకుండానే డీమిలిటేషన్ బిల్లును తీసుకొచ్చిన విధానానికి వ్యతిరేకం. ఇప్పటికే అస్సాం, జమ్మూ కశ్మీర్‌లలో నియోజకవర్గాల పునర్విభజనలో మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు అదే తరహా ఎత్తులు వేస్తోంది' అని ఖర్గే వెల్లడించారు. సమావేశంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, టీఆర్ బాలు (డీఎంకే), తేజస్వీ యాదవ్ (ఆర్జేడీ), సాగరికా ఘోష్ (తృణమూల్), సంజయ్ రౌత్, అరవింద్ సావంత్ (శివసేన-యూబీటీ), సుప్రియా సూలే (ఎన్సీపీ-ఎస్పీ), అన్నీ రాజా (సీపీఐ), నీలోత్పల్ బసు (సీపీఎం), సంజయ్ సింగ్ (ఆప్), మహమ్మద్ బషీర్ (ఐయూఎంఎల్), ఎన్కే ప్రేమచంద్రన్ (ఆర్ఎస్పీ), కపిల్ సిబల్ (స్వతంత్ర ఎంపీ) పాల్గొన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ వర్చువల్‌గా హాజరయ్యారు.

### అన్ని పార్టీలతో మాట్లాడాకే నిర్ణయం: నిర్మలా

కోల్‌కతా: డీలిమిటేషన్ కమిషన్ ప్రతి రాజకీయ పార్టీని సంప్రదిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. 'లోక్‌సభలో సీట్లు 850కి పెంపు అనేది గరిష్ఠ పరిమితి. ప్రతి రాష్ట్రానికి ఒక డీలిమిటేషన్ కమిటీ ఉంటుంది. అది అన్ని పార్టీలతో మాట్లాడిన తర్వాతే ఒక నిర్ణయం తీసుకుంటుంది' అని పేర్కొన్నారు.

# తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వే దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి గౌరవ్ ఉప్పల్‌తో కలిసి తెలంగాణ సామాజిక ఆర్థిక కుటుంబ సర్వే (సీపెక్) సంపూర్ణ డేటాను, నిపుణుల కమిటీ నివేదికను సచివాలయంలో బుధవారం రాత్రి విడుదల చేశారు. వెబ్‌సైట్‌లోనూ అప్‌లోడ్ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంటులో సంఖ్యాబలాన్ని చూసుకుని నియోజకవర్గాల పునర్విభజన, మహిళ బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతోందని ధ్వజమెత్తారు. ఇంకా ఏమన్నారంటే "తెలంగాణ సామాజిక, ఆర్థిక కుటుంబ సర్వేపై రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు స్పందించాలి. వెనుకబాటుతనాన్ని తొలగించడానికి పార్టీలు, కుల సంఘాలిచ్చే సలహాలు, సూచనల్ని రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తుంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ సామాజిక, ఆర్థిక, కుటుంబ సర్వేను ప్రవేశపెట్టి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం.

### రాహుల్‌గాంధీ ఆలోచనల మేరకు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని చేపట్టింది. ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించాం. తొలుత క్యాబినెట్ నిర్ణయం..తర్వాత శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేశాం. ఆ తర్వాత 1,12,36,849 కుటుంబాలను సర్వే చేశాం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 97.10 శాతం కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి. 1.03 లక్షల మంది ఉద్యోగులు పనిచేశారు. సర్వేకు దాదాపు 3.55 కోట్ల మంది ప్రజలు స్పందించారు. వారిచ్చిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా తీసుకుని నివేదిక రూపొందించింది. తెలంగాణ ప్రణాళిక శాఖ ద్వారా ఈ ప్రక్రియను చేపట్టాం. కులం, మతం, విద్య, ఉపాధి, భూమి, ఆస్తులు, వలసలు..ఇలా కీలక సమాచారం సేకరించాం. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, కంచ ఐలయ్య ఇతర ప్రముఖులు, నిపుణులతో ఒక కమిటీని వేయగా నివేదికనూ సమర్పించింది. సమగ్ర సర్వే..కులగణన జరిగినప్పుడు..ఆ వివరాల్ని పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని అనుకున్నాం. కానీ, వివిధ కారణాలతో ఆలస్యమైంది.

### ముందు కాదని తర్వాత కేంద్రం సుముఖత

దేశవ్యాప్తంగా కులగణన చేయాలని 30 నెలల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం కోరితే... కేంద్రం చేయబోమని చెప్పింది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విధానాన్ని రోల్‌మోడల్‌గా దేశవ్యాప్తంగా ప్రాజెక్ట్ చేసింది. దీంతో కులగణన చేయడానికి కేంద్రం ఒప్పుకొంది. తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వే, నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళిక తయారుచేస్తోంది. ఏ వర్గంలో వెనుకబాటుతనం ఉంది..వారికి ఎలా పథకాలు అందించాలో సూచనలు స్వీకరిస్తాం"అని పొన్నం చెప్పారు. అంతకుముందు సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ– రాష్ట్రం చేపట్టిన సీపెక్ సర్వే డేటాను సంపూర్ణంగా విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. సమగ్ర కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెడుతున్నామని ఆయన తెలిపారు.

# 'వికసిత్ భారత్'కు తొమ్మిది ప్రతిజ్ఞలు

- ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- కర్ణాటకలో ఆదిచుంచనగిరి మహాసంస్థాన్ మఠాన్ని దర్శించుకున్న మోదీ
- శ్రీకాలభైరవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మాండ్య: 'అభివృద్ధి చెందిన కర్ణాటక, అభివృద్ధి చెందిన భారత్'అనే స్వప్నం సాకారం కావడానికి ప్రజలు తొమ్మిది సామూహిక ప్రతిజ్ఞలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. జల సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం, శారీరక దృఢత్వం, సామాజిక సేవ వంటి అంశాల్లో ప్రతిజ్ఞలను ఆయన సూచించారు. తొమ్మిది ప్రతిజ్ఞల విషయంలో మనం నిజాయతీ, దృఢ నిశ్చయంతో ముందుకు సాగితే వికసిత్ కర్ణాటక, వికసిత్ భారత్ దిశగా శరవేగంగా పురోగమించగలమని స్పష్టంచేశారు. బుధవారం కర్ణాటక రాష్ట్రం మాండ్యలో ఆదిచుంచనగిరి మహాసంస్థాన్ మఠాన్ని ప్రధానమంత్రి దర్శించుకున్నారు. శ్రీగురు భైరవైక్య మందిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మాజీ ప్రధానమంత్రి, జేడీ(ఎస్) అధినేత హెచ్.డి.దేవెగౌడతో కలిసి 'సౌందర్య లహరి, శివ మహిమ స్తోత్రం'పుస్తకాన్ని విడుదల చేశారు. జ్వాలా పీఠాన్ని సైతం దర్శించుకున్నారు. శ్రీకాలభైరవేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు.

### మోదీ ప్రతిజ్ఞలు

1. జల సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. జల వనరులను జాగ్రత్తగా కాపాడుకోవాలి.

2. ఏక్ పేడ్ మా కే నామ్(తల్లి పేరిట ఒక మొక్క) కార్యక్రమం కింద ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటాలి.

3. జన సమ్మర్థం కలిగిన ప్రాంతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాల్లో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలి. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

4. మన నినాదం వోకల్ ఫర్ లోకల్. స్థానిక ఉత్పత్తులను విరివిగా కొనుగోలు చేసి, ఉపయోగించుకోవాలి. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహిస్తే మన దేశాభివృద్ధికి అది ఎంతగానో దోహదపడుతుంది.

5.దేశీయంగా అందుబాటులో ఉన్న పర్యాటక ప్రాంతాలను సందర్శించాలి. తద్వారా మన దేశంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలి.

6. వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందులను పక్కనపెట్టాలి. రసాయన రహిత, ప్రకృతి హిత వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి.

7. మన రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలను ఒక భాగంగా మార్చుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.

8.నేడు ఒబెసిటీ అతిపెద్ద సవాలుగా మారింది. అందుకే వంటల్లో నూనె వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలి. శారీరక ఆరోగ్యం కోసం నూనె తక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి. నూనె వినియోగాన్ని కనీసం 10 శాతం తగ్గించుకుంటే ఊబకాయ సమస్య పరిష్కారమవుతుంది.

9.యోగాసనాలను మర్చిపోవద్దు. నిత్యం యోగా చేసే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ఫిట్‌నెస్ సాధించడం మన లక్ష్యం. సేవాభావాన్ని పెంపొందించుకోవాలి. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి.

# 'పునర్విభజన'కు వ్యతిరేకంగా ఓటేస్తాం

- మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు
- జనగణన, డీలిమిటేషన్‌తో మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టొద్దు
- తేల్చిచెప్పిన ప్రతిపక్షాలు
- కాంగ్రెస్ చీఫ్ ఖర్గే నివాసంలో 'ఇండియా'కూటమి నేతల భేటీ
- పార్లమెంట్‌లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహంపై చర్చ

న్యూఢిల్లీ: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లులోని నియోజకవర్గాల పునర్విభజన నిబంధనలకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రతిపక్షాలు నిర్ణయించాయి. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని వెల్లడించాయి. సంబంధిత బిల్లును తీసుకొస్తున్న విధానాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పారు. ఇది రాజకీయ ప్రేరేపిత బిల్లు అని ఆరోపించారు. విపక్ష 'ఇండియా'కూటమి పార్టీల నేతలు బుధవారం ఢిల్లీలో ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహంపై చర్చించారు. భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడారు. మహిళ రిజర్వేషన్ల బిల్లును తీసుకొస్తున్న విధానం పట్ల తమకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు. ప్రతిపక్షాలను అణచివేసి బిల్లును నెగ్గించుకోవాలన్నదే ప్రభుత్వ ప్రయత్నంగా కనిపిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్లకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గతంలో ఆమోదించిన సవరణ బిల్లును అమలు చేయాలని కోరుతున్నామని, ప్రభుత్వం మాత్రం డీలిమిటేషన్ పేరిట డ్రామాలాడుతోందని ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్ వ్యవహారాన్ని వ్యతిరేకించాలని ఉమ్మడిగా నిర్ణయించినట్లు స్పష్టంచేశారు. మహిళా రిజర్వేషన్లను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. స్పష్టత లేని జనగణన, భవిష్యత్తు డీలిమిటేషన్‌తో మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టొద్దని కోరారు. పార్లమెంట్ వద్ద ఉండాల్సిన అధికారాలను కార్యనిర్వాహక వర్గానికి కల్పిస్తూ, రాజకీయంగా అనుకూలమైనప్పుడల్లా నియోజకవర్గాలను మార్చేస్తే ఎలా అని ప్రశ్నించారు. అస్సాం, జమ్మూకశ్మీర్‌లో ఇలాంటి మోసం చూశామని ఖర్గే తెలిపారు. అందుకే నియోజకవర్గాల పునర్విభజనను కచ్చితంగా వ్యతిరేకిస్తామని స్పష్టంచేశారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతు ఇస్తోందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ బిల్లును 2023లో పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదించినట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ఇప్పటికే రాజ్యాంగంలో భాగమేనని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రతిపాదిస్తున్న దానికి మహిళా రిజర్వేషన్లతో ఎలాంటి సంబంధం లేదన్నారు. డీలిమిటేషన్‌తో అధికారం దక్కించుకోవాలన్న కుతంత్రం తప్ప ఇందులో ఇంకేముందని ప్రశ్నించారు.

# రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాల నివారణ

- విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 15(ప్రజా తీర్పు )**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాత కొత్తగూడెం హనుమాన్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా ప్రారంభించారు. "రహదారుల భద్రత మన అందరి బాధ్యత" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రహదారుల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యంత కీలకమని అన్నారు . చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలనే విషయాన్ని గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు నియమాల పాటింపు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలల్లో రోడ్డు భద్రతపై పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించాలన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఈ ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. "అరైవ్ -- అ లైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, కోఆర్డినేటర్ నాగశేఖరా శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.



## జీడీసీ భైంసా లెక్చరర్ గుంత సుధాకర్‌కు పీహెచ్.డి - ఘన సన్మానం

**భైంసా, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**

భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల జి డి సి భైంసాకు చెందిన లెక్చరర్ గుంత సుధాకర్ గారు ఆర్థిక బాధ్యత చట్టం మరియు ఆర్థిక లోటు ప్రభుత్వ అప్పులపై దాని ప్రభావం ప్రత్యేకించి తెలంగాణ ప్రభుత్వ అప్పులపై దాని ప్రభావం అనే అంశంపై పరిశోధన చేసి సమగ్ర నివేదిక తెలంగాణ విశ్వవిద్యాలయంలో సమర్పించగా సంతృప్తి చెంది డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా కళాశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పరిశోధనను రిజిస్ట్రార్ డా. యాదగిరి గారి మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. కె. రఘునాథ్ గారు మాట్లాడుతూ,గుంత సుధాకర్ గారి పట్టుదల,కృషి మరియు విద్యాపట్ల అంకితభావం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. యు. రవి కుమార్ గారు మాట్లాడుతూ, ఆయన సాధించిన ఈ ఘనత కళాశాల ప్రతిష్టను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. సీనియర్ అధ్యాపకులు డా. భీమరావు, డా. పవన్ కుమార్, డా. ఎం. శంకర్, ఆర్. రాజు, డా. ఓంప్రకాశ్, డా. కె. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొని గుంత సుధాకర్ గారిని పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలోకళాశాల అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ప్రతిభ

- జిల్లా కలెక్టర్‌కు అధికారుల అభినందన

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజాతీర్పు ):**

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరచడంతో, పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి పూల మొక్కలను అందజేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ప్రోత్సాహం అందించినందుకు కలెక్టర్‌కు అధికారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమిష్టి కృషి ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ ఫలితాలు అందరి కృషి ఫలితమని, రానున్న రోజుల్లో మరింత కష్టపడి జిల్లాను విద్యారంగంలో ముందువరుసలో నిలపాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వేడిగాలులపై అప్రమత్తంగా ఉండాలి

**నిర్మల్, ఏప్రిల్ 15(ప్రజాతీర్పు ):**



జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. సాధారణ స్థాయికి మించి 1.5డిగ్రీల నుండి 3.5డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, జిల్లాలో వచ్చే వారం రోజుల పాటు వేడి గాలులు (హీట్‌వేవ్) ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, ట్రాఫిక్ కూడళ్ల వద్ద అవసరమైన ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, రెడ్‌క్రాస్ వంటి సేవా సంస్థలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. చలివేంద్రాల్లో ప్రజలకు తాగునీటితో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రజలు తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్న వారు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు. జిల్లాలో హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్‌ను అత్యవసరంగా సిద్ధం చేసి అమలు చేయాలని, ప్రదేశాల వారీగా వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి ) వెబ్‌సైట్ ద్వారా నిరంతరం పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు అప్రమత్తంగా ఉండాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, డీహైడ్రేషన్ చికిత్సకు అవసరమైన ఔషధాలను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన వైఎస్ఆర్టీపీ నాయకులు

**జమ్మికుంట ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**




జమ్మికుంట పట్టణానికి చెందిన వైఎస్ఆర్టీపీ మండల అధ్యక్షుడు అంబాల హరీష్‌తో పాటు యూత్ నాయకులు రితీష్, నరేష్, సురేష్, విజయ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కవిత వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంబాల హరీష్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో కవిత నాయకత్వంలో పని చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ సమాజ సేవ చేయడానికి ఈ వేదిక అనుకూలమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, స్థానిక స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి వేగవంత చర్యలు అవసరం

- వెన్నంపల్లిలో వ్యవసాయ భూముల పరిశీలన
- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పెండింగ్ అంశాలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశం

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15,( ప్రజా తీర్పు):**

భూ సమస్యల పరిష్కార దిశగా అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో పలు వ్యవసాయ భూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భూ సంబంధిత సమస్యలను రైతుల నుంచి తెలుసుకున్నారు. భూభారతి ఆన్‌లైన్ వ్యవస్థలో ఉన్న పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో తహసీల్దార్ రాముడు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం

విచ్ఛిన్నమైన విపక్ష ఇండియా కూటమి నుంచి అరుదైన ఐక్యతారాగం వినిపించింది. మహిళా రిజర్వేషన్లకు ప్రతిపక్షం మద్దతు ఇస్తున్నప్పటికీ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం ప్రకటించారు. ఇండియా కూటమి సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్‌కు మేం వ్యతిరేకం కాదు. అయితే బిల్లులను ప్రభుత్వం తీసుకువస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఇది రాజకీయ ప్రేరేపితం. మేం డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తాం అని అన్నారు.

## ఏప్రిల్ 20లోపు పట్టాదార్ పాస్‌బుక్‌తో మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,ఏప్రిల్ 15(ప్రజాతీర్పు ):**



రాబోయే ఖరీఫ్ సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం కోసం మొబైల్ నంబర్ల నవీకరణ ప్రక్రియను రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపట్టిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రస్తుతం గ్రామాల వారీగా రైతుల పట్టాదార్ పాస్‌బుక్‌లను వారి ప్రస్తుత మొబైల్ నంబర్లతో అనుసంధానించే కార్యక్రమం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ కోసం యాప్ వినియోగం, ప్రభుత్వ రాయితీలు, ఇతర వ్యవసాయ సేవలు పొందేందుకు ఈ మొబైల్ నంబర్ అనుసంధానం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా రైతులందరూ తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులను (ఏఈఓ) సంప్రదించి తమ పట్టాదార్ పాస్‌బుక్ వివరాలు, మొబైల్ నంబర్‌ను ధృవీకరించుకోవాలని కలెక్టర్ సూచించారు. మొబైల్ నంబర్ నమోదు సమయంలో వచ్చే ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తి చేయబడుతుందని తెలిపారు. గతంలో తప్పుగా నమోదైన మొబైల్ నంబర్లను సవరించుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. అలాగే రైతు రిజిస్ట్రీలో పేరు లేని వారు వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మొబైల్ నంబర్ల అప్‌డేటింగ్ ప్రక్రియకు ఏప్రిల్ 20, 2026 తుది గడువు కాగా, అందరూ నిర్ణీత సమయంలోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## బీజేపీ నేత రామకృష్ణారెడ్డి అనుమానాస్పద మృతి...

**బడంగ్‌పేట్ సర్కిల్‌లో అవినీతి బహిర్గతం చేసిన నేత... 150 కోట్ల స్కామ్ వెలికితీతలో కీలక పాత్ర**

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.15**



మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ మండలంలోని బడంగ్‌పేట్‌లో విషాదం చోటు చేసుకుంది. బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామ కృష్ణారెడ్డి తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ప్రజల సమస్యలపై ఎప్పుడూ పోరాడుతూ మంచి పేరు సంపాదించిన ఆయన, బడంగ్‌పేట్ సర్కిల్‌లో అవినీతి అంశాలపై గళమెత్తి సుమారు 150 కోట్ల రూపాయల స్కామ్‌ను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. అయితే అకస్మాత్తుగా జరిగిన ఈ మృతి పలు అనుమానాలకు తావు కల్పిస్తోంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత, వేగం పై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు
- గడువులోపు పూర్తి చేయాలని ఆదేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్15(ప్రజా తీర్పు )**



సుజాతానగర్ మండలం మద్రి తండ గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 99 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 65 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లేబర్ చార్జీలు ఎంత అవుతున్నాయి, అదనంగా లబ్ధిదారులు ఎంత మొత్తం వెచ్చిస్తున్నారు వంటి అంశాలపై ప్రశ్నించి సమగ్ర సమాచారం సేకరించారు. ఈ క్రమంలో మూడ్ మౌనిక, హాథిరాం, భూక్య అమల, భూక్య సునీత, భూక్య పంతులీ తదితర లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు. గ్రామంలో సుమారు 650 మంది జనాభా ఉండగా, వారిలో అధిక సంఖ్యలో తాపీ మేస్త్రీలు ఉన్నారని కలెక్టర్ గమనించారు. ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి అదనంగా లబ్ధిదారులు స్వంతంగా పెట్టుబడి పెట్టి, తామే స్వయంగా ఇళ్ల నిర్మాణంలో పాల్గొనడం ద్వారా లేబర్ ఖర్చులను తగ్గించుకుంటూ ఇళ్లను నిర్మించుకుంటున్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనల ప్రకారం జరుగుతోందో లేదో అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ఇళ్ల విస్తీర్ణం, నిర్మాణ పరిమాణాన్ని అధికారులతో టేప్‌తో కొలిపించి నిర్ధారించారు. ఎలాంటి నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అన్ని నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పనుల పురోగతిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, గృహ నిర్మాణ శాఖ ఏఈ లాల్ సాబ్, పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల క్రమశిక్షణపై సీపీ ప్రశంసలు

- రోడ్డు భద్రతపై అవగాహనతో భవిష్యత్‌కు బాటలు
- సీపీ అంబర్ కిషోర్ ఝూ

**(వి,వెంకటేష్,ప్రజాతిర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 15**



రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్, జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో,జైపూర్ సీఐ నవీన్,ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ,మంచిర్యాల జోన్ డీసీపీ ఏ.భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చూపుతున్న క్రమశిక్షణను అభినందించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలను నేర్చుకుని పాటించడం చాలా ముఖ్యమని తెలిపారు.విద్యార్థి దశలో అలవర్చుకున్న మంచి అలవాట్లు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ఈ నియమాలను కేవలం మనమే పాటించడం కాకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులకు కూడా వివరించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను వివరించి,ప్రతి ఒక్కరూ నియమాలను గౌరవించి పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ద్వారా వ్యక్తిగతంగా, కుటుంబ స్థాయిలోనే కాకుండా సమాజం మరియు రాష్ట్రానికి కూడా మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలపై చిత్రాలు వేశారు.సీపీ, డీసీపీలు వాటిని పరిశీలించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు పోస్టుకార్డు ద్వారా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సీట్ బెల్ట్ వినియోగించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, రహదారి క్రమశిక్షణతో ప్రవర్తించాలని తెలియజేస్తూ లేఖలు రాశారు.అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత నియమాలను పాటిస్తామని, కుటుంబ సభ్యులతో కూడా పాటించేలా చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.



## ట్రాఫిక్ నియమాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 15**

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విస్తృత రోడ్డు భద్రత అవగాహన చిన్న వయస్సులోనే ట్రాఫిక్ ఆ నిబంధనలు పాటించడం అలవరచుకోవడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చనే లక్ష్యంతో కార్యక్రమం కింద జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మూడవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు "డియర్ పేరెంట్స్, ప్లీజ్ బై ఏ హెల్మెట్ ఫర్ మీ అండ్ మామ్" అనే సందేశంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని సూచించారు. అలాగే విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, స్కూల్‌కు వెళ్లే సమయంలో ఇరుపక్కల చూసుకుని జాగ్రత్తగా దాటడం, స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం వంటి అలవాట్లు నిత్యజీవితంలో పాటించాలని సూచించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాల పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత...



**(నార కట్ల మధు, ప్రజాతీర్పు చందుర్తి) ఏప్రిల్ 15**

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటించాలని చందుర్తి ఎస్సై జె. రమేష్ పేర్కొన్నారు. చందుర్తి మండలం మూడపల్లి జడ్పీ హెఛ్ స్ పాఠశాలలో బుధవారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం లో భాగంగా ఎస్సై జె. రమేష్ పోలీస్ సిబ్బంది తో పాల్గొని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నమన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని కోరారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ మాట్లాడటం నిషేధం అని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ, వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో 17న భారీ ఉద్యోగ మేళా

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15,( ప్రజా తీర్పు):**



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 17న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారీ ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో ఈ మేళా నిర్వహించబడనుంది.శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని టాస్క్ ప్రాంతీయ కేంద్రంలో కార్యక్రమం ప్రారంభమవుతుంది.ఈ ఉద్యోగ మేళాలో అజే సొల్యూషన్స్, వార్కస్ ఈవీ మోటార్స్, మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులతో ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయనున్నాయి. డిప్లొమా, ఐటీఐ, ఎంబీఏ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని కలెక్టర్ పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు రెండు సెట్ల తాజా జీవన వివరాల పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు తప్పనిసరిగా మర్యాదపూర్వక దుస్తుల్లో రావాలని, నిర్ణీత సమయానికి ముందుగానే వేదికకు చేరుకోవాలని తెలిపారు.జిల్లాలోని అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి సంస్థల్లో ఉద్యోగాలు సాధించాలన్నారు. మరిన్ని వివరాలకు పెద్దపల్లిలోని టాస్క్ ప్రాంతీయ కేంద్రాన్ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 50% సబ్ కోటా కేటాయించాలి

- స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు
- చీకూరి లీలాగౌడ్

**సూర్యాపేట ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**



మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు జనాభా ప్రాతిపదికగా 50 శాతం సబ్ కోటా కేటాయించాలని బీసీ మహిళా నాయకురాలు చీకూరి లీలావతి డిమాండ్ చేశారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీ మహిళలకు మద్దతుగా నిలవాలని కోరారు.అప్పుడే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు బీసీ మహిళలు నారిశక్తిగా గళం విప్పి తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. ఇప్పుడే స్పందించకపోతే మహిళా రిజర్వేషన్లలో అగ్రవర్ణాల మహిళలకే అధిక ప్రాధాన్యం దక్కే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి బీసీ గళం పార్లమెంట్‌కు చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా "ఒక పోరాటం" స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలిగా తాను బీసీ మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని చీకూరి లీలావతి స్పష్టం చేశారు.

# ట్రాఫిక్ అరైవ్ అలైవ్ అవగాహన సదస్సు

**భైంసా, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**



ఈ రోజు ట్రాఫిక్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా తానూర్ మండలంలో తానూర్ ఎస్సై షేక్ జుబేర్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను వివరించి, దాన్ని సరైన విధంగా ఎలా ధరించాలో ప్రాక్టికల్‌గా చూపించడం జరిగింది. అలాగే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాలలు మరియు ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి పాఠశాల హెచ్‌ఎమ్ శ్రీమతి కిరణ్ మయి, వాసవి పాఠశాలహెచ్‌ఎమ్ లక్ష్మణ్ వివేకానంద పాఠశాల హెచ్‌ఎమ్ విషాంత్ డిస్కవరీ డ్రీమ్స్ పాఠశాల హెచ్‌ఎమ్ పెంటాజీ ఆర్యభట్ట ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి హ్యూమన్ చెయిన్ ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా పోలీసు శాఖ కృషి కొనసాగుతోంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ షేక్ జుబేర్ అన్నారు.



## సామ్ మామ్ పై మరియు పిల్లలకు అభివృద్ధి మైలు రాళ్ల పై అవగాహనా సదస్సు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 15**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామం లో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ్ ప్రోగామ్ యొక్క ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీలు మరియు బాల్ందలు జీరో నుండి ఆరు సంవత్సరాల పిల్లలు తీసుకోవలసిన పోషకాహారాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జెరిగింది జంక్ ఫుడ్ తినకుండా ఆవిరి ఫుడ్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది అని,పిల్లల బరువులను గుర్తించి సామ్ మామ్ అవేర్నెస్ ఇవ్వడం జరిగింది అంగన్వాడి పిల్లలను అంగన్వాడి స్కూల్ కి పంపించాలని అభివృద్ధి మైలురాళ్లు వాళ్ళ అవగాహన చేయడం జరిగింది ఇంట్లో తయారు చేసిన ఫుడ్ తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాయపట్నం గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబెర్స్ తల్లులు కిశోరబాలికలు పిల్లలు గ్రామ పెద్దలు అంగన్వాడీ టీచర్స్ గ్రామ పెద్దలు పాల్గున్నారు.

## సి ఎం చే గల్ఫ్ గాయం పుస్తకం ఆవిష్కరణ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్15.**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో మంగళవారం రాత్రి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో జగిత్యాల కు చెందిన కాంగ్రెస్ నాయకుడు, గల్ఫ్ బాధితుల ప్రతినిధి చాంద్ పాష రూపొందించిన గల్ఫ్ గాయం పుస్తకం విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం ఎపుడు చిత్త శుద్దితో ఉంటుందని పేర్కొన్నారు. పుస్తకం విడుదల చేసిన వారిలో పాల్గొన్న మినిస్టర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జగిత్యాల శాసనసభలు డా. సంజయ్ కుమార్ , జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య , జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం

**రామడుగు, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చారు. రిటైర్డ్ పోలీస్ అధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు, యాకూబ్ టెంట్ హౌస్ యజమాని మహమ్మద్ అబ్దుల్ ఖదీర్ కుమారులు అయిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ అజీజ్, హనీఫ్‌లు ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన రూ.3 లక్షల వ్యయాన్ని భరించి నిర్మించి ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు దాతల సేవాభావాన్ని ప్రశంసిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దాతల కుటుంబాలకు శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గోనెపల్లి రాజయ్య, అనుపురం రాజయ్య, పూరెల్ల మనోజ్, తిరుపతి, మూల శ్రీను, గుర్రం శ్రీకాంత్, శంకరయ్య, గౌడ సంఘం సభ్యులు పూరెళ్ల శేఖర్, పంజాల జగన్, రాయమల్లు, తిరుపతి, భాను, ముస్తాక్, వసీం తదితరులు ఉన్నారు.



## స్కూల్లో రోడ్డు భద్రత ప్రమాద నివారణపై అవగాహన కార్యక్రమం

**పెగడపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**

ఈరోజు పెగడపల్లి మండలంలోనివైష్ణవి హై స్కూల్ నందు అర్రైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే ను పురస్కరించుకొని పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ గారు వైష్ణవి హై స్కూల్ నందు స్కూల్ పిల్లలకు రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, పాదాచారులు రోడ్డు దాటడం, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాలను పిల్లలకు తెలియపరచి అట్టి అంశాలను వారి తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు తెలియపరచి రోడ్డు ప్రమాదాల ప్రమాదాల బారిన పడకుండా ఉండేట్లు తెలుపాలని తెలియజేశారు.ఇటి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్ భద్రత పై లెటర్ రైటింగ్ పోటీ నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు మరియు విద్యార్థులకు రోడ్డు భద్రత పై వ్యాసరచన పోటీలు కూడా పెట్టడం జరిగింది. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి విద్యార్థిని విద్యార్థులకు తగు సూచనలు చేయడం జరిగింది.

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 15,(ప్రజాతీర్పు)**



హైదరాబాద్‌లోని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థలో 2026--27 విద్యా సంవత్సరానికి పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్‌రావు తెలిపారు.అనాథ బాలికలు, పాక్షిక అనాథలు (తల్లి లేదా తండ్రిని కోల్పోయిన వారు), నిరుపేద బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధితులు, దివ్యాంగ బాలికలు పదో తరగతి పూర్తి చేసి అర్హత సాధించిన వారు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు.సివిల్ ఇంజనీరింగ్, విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సెమీ కండక్టర్ సాంకేతికత, ల్యాండ్‌స్కేప్ తదితర మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.దరఖాస్తుదారులు కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు (అనాథలకు మినహాయింపు), మరణ ధ్రువీకరణ పత్రం (అనాథలకు మాత్రమే), బోనాఫైడ్, చదువు ధ్రువపత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో తమ దరఖాస్తులను మే 25లోపు పెద్దపల్లి పట్టణంలోని కోర్టు సమీపంలోని బాలరక్ష భవన్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.



## కీసరలో అంబేద్కర్ చౌక్ వద్ద అలై-బలై కార్యక్రమం ఏసీపీ ఆధ్వర్యంలోనిర్వహణ.

**(వినోద్, ప్రజా తీర్పు, కిసర మేడ్చల్ ) ఏప్రిల్ 15**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌక్ వద్ద బుధవారం అలై బలై కార్యక్రమం ఘనంగా జరిగింది. స్ఫూర్తి డిగ్రీ మరియు ఇంటర్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సామాజిక ఐక్యత, శాంతి, సోదరభావం పెంపొందించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, పరస్పర గౌరవం, సహనం, ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. అలై బలై వంటి కార్యక్రమాలు సమాజంలో స్నేహభావాన్ని పెంపొందించడంలో ముఖ్యమని తెలిపారు. అదే సమయంలో మత్తు పదార్థాలు సేవించడం, మద్యం తాగి వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యల వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎస్ చక్రపాణి, సీ ఐ ఆంజనేయులు, ఎస్ ఐ హరిప్రసాద్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు.



## పి సి పి ఎన్ డి టి ఆక్టును దుర్వినియోగం చేస్తే చట్ట ప్రకారం చర్యలు

**జమ్మికుంట ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**

డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ జమ్మికుంట పట్టణంలోని మెగా డయాగ్నస్ సెంటర్ లోటస్ డయాగ్నిస్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో భాగంగా సెంటర్ నిర్వాహకులకు పి సి పి ఎన్ డి టి ఆక్టును గర్భధారణకు ముందు ప్రసవపూర్వ నిర్ధారణ పద్ధతులు లింగ ఎంపిక నిషేధం చట్టం, 1994. పకడ్బందీగా అమలు చేయాలని రికార్డులను ఫారం ఎఫ్ లో పొందుపరచాలని ఒకవేళ రికార్డులు ఫారం ఎఫ్ లో పొందుపరచకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి మీద పిసి పి ఎన్ డి టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని,డయాగ్నిసిస్ సెంటర్ కు వచ్చే పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, సూపర్వైజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 15.**

జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కె జి బి వి ) ఇంటర్మీడియట్ పరీక్షల్లో విశిష్ట ఫలితాలు సాధించాయి. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత తో కలిసి అభినందించి ప్రశంసించారు. వారి కృషి మరియు పట్టుదల ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో కె జి బి వి రాయికల్‌కు చెందిన వా. శృతి 1000 మార్కులకు 988 మార్కులు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో కె. కార్తీక 500 మార్కులకు 492 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ సాధించినందుకు జిల్లాకు గర్వకారణమని తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం ఫలితాలు గత సంవత్సరాలతో పోలిస్తే మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని మొత్తం 12 కె జి బి వి లలో ప్రథమ సంవత్సరంలో 89.52 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో 92.72 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థినులను సత్కరించారు. అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె. రాము, సంబంధిత కోఆర్డినేటర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలు, భద్రతపై అవగాహన

**చిగురుమామిడి, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**

వాహనదారులు,యువత వాహనాలు నడిపే క్రమంలో తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్-అలీవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాలు,రోడ్డు ప్రమాదాలు,వాటి నియంత్రణ,మైనర్ డ్రైవింగ్,అతి వేగం,రాంగ్ రూట్ డ్రైవింగ్,నిర్లక్ష్యపు డ్రైవింగ్,ట్రిపుల్ రైడ్, విత్‌ఔట్ సీటు బెల్ట్ అండ్ హెల్మెట్,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వలన జరిగే అనర్థాలు,వాటి వలన చట్ట పరంగా ఎదుర్కొనే చర్యలను గురించి వివరించారు. ఈ సందర్భంగా వేర్ హెల్మెట్ డాడ్ బై వన్ ఫర్ మామ్ అండ్ మీ అను పోస్టర్ ను పాఠశాల విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డార్విన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# 2 బి ఎచ్ కె వాణిజ్య షాపుల వేలంపై సిపిఎం నిరసన

### కీసర తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన

**(వినోద్, ప్రజా తీర్పు కిసర,మేడ్చల్ జిల్లా,) ఏప్రిల్ 15:**



మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్,మల్కాజ్‌గిరి 2 బి ఎచ్ కె హౌసింగ్ కాలనీలలో వాణిజ్య షాపుల విక్రయానికి ప్రభుత్వం చేపట్టిన వేలం పాటపై రాజకీయంగా చర్చ మొదలైంది. చైతన్య నగర్, చర్లపల్లి, శ్రీరామ్ నగర్, కొర్రెముల మరియు రాంపల్లి ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలకు సంబంధించిన షాపులను ఈరోజు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కీసర ఆధ్వర్యంలో వేలం వేయడం జరిగింది. ఈ వేలం పాటకు సుమారు 100 మందికి పైగా ఆసక్తి గల వ్యక్తులు హాజరై పాల్గొన్నారు. ప్రభుత్వ నిర్ణయంపై వ్యతిరేక స్వరాలు కూడా వినిపించాయి. భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కీసర తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. సిపిఎం నేతలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కె . చంద్రశేఖర్ రావు హయాంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించి పేదలకు అందించిన 2 బి ఎచ్ కె ఇళ్లలోని వాణిజ్య షాపులను వేలం వేయడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని, వేలంలో వచ్చే నిధులు ఎక్కడ వినియోగిస్తారో స్పష్టత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా నాయకుడు కోమటి వెంకట్ మాట్లాడుతూ వాణిజ్య షాపులను కాలనీల్లో నివసించే లబ్ధిదారులకే కేటాయించాలి దీని ద్వారా వారికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి కాలనీల నిర్వహణ (మెయింటెనెన్స్) సులభతరం అవుతుంది అలాగే, 2 బి ఎచ్ కె కాలనీల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.500 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు ప్రభుత్వం ముందు ఈ క్రింది డిమాండ్లు ఉంచారు. ఉచిత నిర్వహణ మరియు మరమ్మతులు నిరంతర నీటి సరఫరా నిరంతర విద్యుత్ పరిశుభ్రత చర్యలు భద్రతా ఏర్పాట్లు పబ్లిక్ పార్కులు, లైబ్రరీలు ఏర్పాటు ఈ అంశంపై గత నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ చెన్నారెడ్డికి సిపిఎం నాయకులు వినతిపత్రం సమర్పించినప్పటికీ, ప్రభుత్వం స్పందించకుండానే వేలం పాట నిర్వహించడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 15**

వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, గుడిపేట పోలీస్ బెటాలియన్ అడ్మిన్ వెంకటరాములు, జిల్లా రవాణా అధికారి గోపికృష్ణ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపే సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బ్రీత్ ఎనలైజర్స్, స్పీడ్ గన్స్ అవసరం మేరకు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మనం పాటించే చిన్న చిన్న విషయాలే మన ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన బాల్యమిత్రులు

### మృతుడి కుటుంబానికి 65 వేల ఆర్థిక సాయం

**జమ్మికుంట ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**

హుజురాబాద్ ఏరియా ఆస్పత్రిలో సెక్యూరిటీగా పనిచేస్తున్న ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన ముప్పు నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన బాల్యమిత్రులు నరేష్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నిమిషం మౌనం పాటించారు. 2003-04 వరకు పదవ తరగతి సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో కలిసి చదివిన స్నేహితులు నరేష్‌తో పంచుకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. "మాతో కలిసి ఆడి పాడి చదువుకున్న మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరం" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బాల్యమిత్రులతో పాటు ఇంటర్, డిగ్రీ చదివిన తోటి మిత్రులు కలిసి రూపాయలు 65 వేల నగదును నరేష్ సతీమణికి అందజేశారు. నరేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇకపై కూడా నరేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తోడుగా నిలుస్తామని మిత్రులు తల్లికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు గ్రామానికి చెందిన బాల్యమిత్రులు, ఇంటర్-డిగ్రీ మిత్రబృందం పాల్గొన్నారు.

## సీఎం గారితో మార్కెట్ కమిటీ చైర్మన్

**పెగడపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**



జగిత్యాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఆయనతోపాటు జిల్లా ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ చెట్ల కిషన్ లింగంపల్లి మహేష్ మండల నాయకులు బండారి శ్రీనివాస్ కడారి తిరుపతి పూసల తిరుపతి ఎలగొండ కృష్ణ హరి ఐలేని వంశీధర్ రావు ఉన్నారు

# విద్యార్థులు తమ విలువైన సమయాన్ని చదువుకే కేటాయించాలి

- ఎండిఆర్ హైస్కూల్‌లో 'ప్రజా పాలన' అవగాహన సదస్సు
- విద్యార్థులకు కీలక సూచనలు చేసిన ఎస్ఐ బండి మోహన్

**సూర్యాపేట ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు హుజూర్ నగర్ లోని ఎండిఆర్ హైస్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూర్ నగర్ టౌన్ ఎస్ఐ బండి మోహన్ ముఖ్య అతిథిగా హాజరై,ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు సోషల్ మీడియా వాడకం విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. నేటి కాలంలో సాంకేతికత ఎంత ఉపయోగకరమో, అంతకంటే ఎక్కువ ప్రమాదకరంగా మారుతోందని, అపరిచిత వ్యక్తులతో సామాజిక మాధ్యమాల్లో పరిచయాలు పెంచుకోవడం వల్ల సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని చదువుకే కేటాయించాలని,సోషల్ మీడియాకు బానిసలై భవిష్యత్తును పాడుచేసుకోవద్దని హితవు పలికారు. అలాగే,సమాజాన్ని పట్టి పీడిస్తున్న"డ్రగ్స్ మరియు గంజాయి"వంటి వ్యసనాల వల్ల కలిగే అనర్థాలను ఎస్ఐ వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రయాణాల్లో రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రాణ రక్షణకు ఎంతో ముఖ్యమని,మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్ రెడ్డి,ఏఓ పింగిలి నర్సిరెడ్డి మాట్లాడుతూ పోలీసు శాఖ వారు పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు ఇలాంటి సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది,పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 15**



మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మందమర్రి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు, మారుతి ప్రసాద్, మురళీకృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి మందమర్రి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వేసవి అయినందున ప్రజలకు అంతరాయం లేకుండా ప్రతి రోజు నీటిని సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మందమర్రి మండల కేంద్రంలోని నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ దేవానంద్ లతో కలిసి సందర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టాంకామ్ ద్వారా విదేశాలలో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, జర్మనీలో ప్రతి సంవత్సరం 5 లక్షల ఉద్యోగుల అవసరం ఉందని, ప్రతి సంవత్సరం 90 వేల వీసాలు జారీ చేసేందుకు ఆ దేశం ముందుకు వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అధునాతన సాంకేతిక కేంద్రాల (ఎ.టి.సి.)ద్వారా 25 వేల మంది యువతకు వివిధ కోర్సులలో నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 4 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుందని తెలిపారు. టామ్ కామ్ ద్వారా 4 నెలల్లో జర్మన్ భాష నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఉపాధి కొరకు ప్రైవేటు ఏజెన్సీల మాటలు నమ్మి మోసపోవద్దని, విదేశాల్లో భారతీయ యువతకు విస్తృతమైన అవకాశాలున్నాయని, టాంకాం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇప్పటికే లక్షకు పైగా ఉద్యోగాలు కల్పించిందని, టామ్ కామ్ కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇదే తరహాలో అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ దేవానంద్ లతో కలిసి మందమర్రిలోని ఎ.టి.సి. సెంటర్ను సందర్శించారు. ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణ సంస్థలను మరింత అభివృద్ధి చేస్తూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వివిధ వృత్తి విద్య కోర్సులలో శిక్షణ అందించి స్వయం ఉపాధి దిశగా నిరుద్యోగ యువతను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చిల్వ కోడూరు గ్రామంలో అరేవ్ అలైవ్ కార్యక్రమం

- గొల్లపెల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి

**(కుమారస్వామి ప్రజాతీపు జగిత్యాల రూరల్) ఏప్రిల్15**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో "ఆరైవ్ ఆ లైవ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు తెలియజేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, అతివేగం నివారించాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్తులు అధికారులు కలిసి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల హెచ్ఎం లక్ష్మీ భాయి, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, కారోబార్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## చెరువులో పడి పశువుల కాపరి మృతి

**(ఎలుక భగవాన్, ప్రజాతీర్పు,ఎండపల్లి) ఏప్రిల్ 15**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన అంకతి పెద్ద కోటయ్య( 65) ప్రమాదవశాత్తు కప్పారావుపేట చెరువులో పడి మృతి చెందినట్లు వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన పెద్ద కోటయ్య రోజులాగే ఈనెల 14న ఉదయం పశువులు మేపడానికి వెళ్లగా, అట్టి పశువులు కప్పారావుపేట గ్రామ శివారులో గల చెరువులోకి పోగా, వాటిని తోలడానికి చెరువులోకి దిగిన కోటయ్య ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుని కుమారుడు అంకతి రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు లో భాగంగా ఘటన స్థలాన్ని సందర్శించి, మృతుడి శవాన్ని చెరువులోంచి బయటకు తీపించి, శవ పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించామని, కేసు పై దర్యాప్తు కొనసాగుతుందని ఎస్సై ఉదయ్ కుమార్ వెల్లడించారు.



## కెసిఆర్ కప్ -2026తో క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి పెంపొందుతుంది..

**(నార కట్ల మధు ప్రజాతీర్పు, చందుర్తి) ఏప్రిల్ 15**

రాజన్నసిరిసిల్ల జిల్లాలో యువతను ప్రోత్సహించడానికే కేటీఆర్ ఎల్లప్పుడూ ముందుంటారు చందుర్తి మండల కెసిఆర్ కప్ టోర్నమెంట్ లో గెలిచిన విజేతకు ట్రోఫీ... నగదు బహుమతి ప్రధానం చేసిన బి ఆర్ స్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువతను ప్రోత్సహించడానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎల్లప్పుడూ ముందుంటారని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని నింపేందుకే లికెసిఆర్ కప్ - 2026 టోర్నమెంటును నిర్వహిస్తున్నామని ఎతీం పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు బుధవారం చందుర్తి మండలంలో కెసిఆర్ కప్ టోర్నమెంటు ఫైనల్లో చందుర్తి సూపర్ కింగ్స్ జం చందుర్తి టైటాన్స్ జట్లు తలపడగా చందుర్తి సూపర్ కింగ్స్ విజేతగా నిలిచింది. గెలిచిన టీంకు 50వేల నగదు బహుమతి, రన్నరప్ గా చందుర్తి టైటాన్స్ 20 వేల బహుమతి చల్మెడ చేతుల మీదుగా అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ మధుకు 5వేల నగదు బహుమతి అందజేశారు. అలాగే రెండు జట్ల క్రీడాకారులకు మెడల్స్ ను అందజేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి లక్ష్మీనరసింహారావు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001లో కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తుచేస్తూ.... పార్టీ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ఈ టోర్నీని చేపట్టినట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువతను ప్రోత్సహించడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎప్పుడు ముందుంటారని తెలిపారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. గెలుపు -ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని తెలిపారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా ముగించిన మండల నాయకులకు, టోర్నమెంట్ నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మేకల ఎల్లయ్య, స్థానిక సర్పంచి చిలుక మల్లీశ్వరి అంజిబాబు, మరాటి మల్లిక్, నాయకులు తిప్పని శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్ బైరగోని రమేష్, దారం బాల్రెడ్డి, మాదాసు ప్రసాద్, ఎండి సమీర్, పోతరాజు నగేష్, ఎండి ఇస్మాయిల్, దుమ్మ ఆనంద్, భూక్య గబ్బర్ సింగ్, గసికంటి కిషన్, వట్టిమల్ల లక్ష్మణ్, చంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విత్తనాలే విక్రయించాలి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 15**



జిల్లాలో రాబోయే వానకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు విత్తన కొరత లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆడిటోరియం సమావేశ మందిరంలో విత్తన డీలర్లు, సహకార సంఘాల సీఈఓలు, ఎఫ్‌పీఓలు, ఏఆర్ఎస్‌కే ప్రతినిధులతో భారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విత్తన సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మన జిల్లా లో తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ కరీంనగర్ యూనిట్ కు సంబందించిన గోదాములను మెడికల్ కాలేజీకి బదిలీ చేయడం వల్ల గత 3 సంవత్సరాల నుండి జిల్లా రైతులు తీవ్రంగా ఇబ్బంది పడటాన్ని గమనించిన సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో వెంటనే ప్రభుత్వం నుంచి రంగపేట వద్ద 8 ఎకరాల భూమి ఇప్పించి ఆధునికరణతో కూడిన విత్తన "శుద్ధి కేంద్రాన్ని" ఏర్పాటు చేయించి ఈ వానాకాలం నుంచి సీడ్స్ కార్పొరేషన్ కరీంనగర్ యూనిట్ ను రంగపేట నుంచి నాణ్యమైన విత్తనాలను ఉమ్మడి జిల్లా రైతులకు సరఫరా చేస్తామని తెలిపారు.

### రైతుల వద్దే ఉత్పత్తిపరీక్షల తర్వాతే పంపిణీ

తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ పనితీరును వివరిస్తూ మన రైతులు పండించిన విత్తనాలనే సేకరించి, వాటిని అధునాతన ల్యాబ్‌లలో పరీక్షించి, నాణ్యత నిర్ధారణ అయిన తర్వాతే తిరిగి రైతులకు సాగు కోసం అందిస్తున్నట్లు ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీలకు దీటుగా ప్రభుత్వ విత్తనాల నాణ్యత ఉంటుందని అన్వేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రస్తుత సీజన్‌కు అవసరమైన వరి విత్తనాలు సమృద్ధిగా ఉన్నాయని అన్వేష్ రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్నారకల్లో ప్రధానంగా బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 జెజిఎల్ 27356 రకాలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. దొడ్డు రకాల విషయానికి వస్తే కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 రకాలను నిల్వ ఉంచినట్లు తెలిపారు. వీటితో పాటు భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము, పిల్లిపెసర రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డీలర్లు ఎట్టి పరిస్థితులో సంస్థ విత్తనాలు అమ్మాల్సిందే అన్నారు. సహకార సంఘాలు, ఏఆర్ఎస్‌కే కేంద్రాల తీరుపై చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. కేవలం రాయితీపై ఇచ్చే విత్తనాల విక్రయానికే పరిమితం కాకుండా, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల విత్తనాలను విక్రయించాలని ఆదేశించారు. లైసెన్స్ ఉన్న ప్రతి డీలర్ తప్పనిసరిగా ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను తన దుకాణంలో ఉంచాలని, రైతులకు వాటిని ప్రోత్సహించాలని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలో సాగు అంచనాలను చైర్మన్ ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మీశ్రా, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ జిల్లా సహకార అధికారి సీడ్ కార్పొరేషన్ మేనేజర్ రాజీవ్ కుమార్ కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మానకొండూర్ ఏఎంసి వైస్ చైర్మెన్ రామిడి తిరుమల్ రెడ్డి ఏడిఏ లు మండల వ్యవసాయ అధికారులు ,విత్తన అధికారులు శ్రీకాంత్, మౌనిక వివిధ మండలాల నుంచి వచ్చిన డీలర్లు, ఎఫ్‌పీఓ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళా దారుణ హత్య? ప్రజా తీర్పు న్యూస్ ప్రతినిధి నార కట్ల మధు

**రాజన్న, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళను దారుణంగా హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది, ఈ ఘటన సిరిసిల్ల మున్సిపల్ పరిధి 24 వ వార్డు రాజీవ్ నగర్ లో జరిగింది, స్థానికుల వివరాల ప్రకారం కోన లక్ష్మి 75 అనే వృద్ధురాలికి ముగ్గురు కుమారులు ఉండగా ఒకరు చనిపోయారు. ఇద్దరిలో ఒకరు వేముల వాడ మరొకరు సిరిసిల్ల పట్టణంలోని సర్దార్ నగర్ లో నివాసం ఉంటున్నారు. కొనలక్ష్మి, రాజీవ్ నగర్ లో ఒంటరిగా ఉంటుంది, ఈ క్రమంలో చిన్న కొడుకు వెంకటేష్ మంగళవారం సాయంత్రం తల్లి వద్దకు రాగా..రక్తపు మడుగులో పడి ఉంది, దగ్గరికి వెళ్లి చూడగా దుండగులు గొంతులో కత్తితో పొడవడంతో మృతి చెందినట్లు గుర్తించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు హత్య ఘటనకు సంబం ధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది, కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గనులపై కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకై టి ఎన్ టి యు సి కార్మిక బాట

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 15**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసులో సింగరేణి కార్మిక బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది సింగరేణి కార్మికుల యొక్క పెండింగ్ సమస్యలపై అలాగే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి వారిని అడిగి తెలుసుకోవడం కొరకు వెళ్లడం జరిగింది బెల్లంపల్లిలో సింగరేణి ఆధీనంలో ఉన్నటువంటి 34 వార్డులకు సింగరేణి యాజమాన్యం ఆధీనంలో ఉన్నటువంటి వార్డులకు నీటి సరఫరా క్వార్టర్స్ మరమ్మత్తు లాంటి పనులను చేయుట కొరకు ఆఫీసు ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఎన్నో సంవత్సరాల క్రితం బస్తీల్లో వేసినటువంటి వాటర్ పైప్ లైన్ చేతులు బట్టి చీకిపోయి పైపులకు రంధ్రాలు పడి కొన్ని వార్డులలో నీరు వృధాగా పోవుచున్నది అట్టి విషయాన్ని జెఈ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింద జేఈ మా దగ్గర పైపులు మరమ్మత్తు చేయుటకు మెటీరియల్స్ లేవు పర్మనెంట్ వెల్డర్ కూడా లేదు అలాగే సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కార్మికులకు క్యాంటీన్ త్రాగుటకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కోల్ ఇండియా లో కాంట్రాక్ట్ కార్మికులకు ఫస్ట్ క్యార్టగిరి వేతనం చెల్లిస్తున్న సింగరేణిలో మాత్రం చెల్లించటం లేదు సివిల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల చే ఎనిమిది గంటల పని చేయించాలని ఉన్న కాంట్రాక్టర్లు 12 గంటల పని చేయించుకుని వారి శ్రమకు తగ్గ వేతనం సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టుకు చెల్లించిన కాంట్రాక్టర్లు మాత్రం వారికి సరియైన వేతనం చెల్లించడం లేదు అని కాంట్రాక్ట్ కార్మికులు డ్రైవర్లు కు సరియైన వేతనాలు చెల్లించాలని టిఎన్టిసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక బాట కార్యక్రమంలో పలు విషయాలను టిఎన్టియుసి నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది అలాగే బెల్లంపల్లిలో బొగ్గుని క్షేమాలు అయిపోయినందున ఖాళీగా ఉన్నటువంటి క్వార్టర్స్ ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మని రామ్ సింగ్, కోరారు సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం గా గెలిచినటువంటి కార్మికుల యొక్క సమస్యల పరిష్కరించడంలో విఫలమవడం వలన మేనేజ్మెంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని వెంటనే మందమరి జీఎం, సివిల్ డిపార్ట్మెంట్ లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసు అలాగే జీఎం ఆఫీసు ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పి మణిరామ్ సింగ్ బెల్లంపల్లి ఏరియా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గజ్జి దుర్గయ్య,ఉపాధ్యక్షులు గైని తిరుపతి,బొల్లు మల్లయ్య,బి కుమార్,ఎం రాజయ్య,ఎండి అన్వర్,ఎస్ ఎస్ పాండే,జి శ్యామ్,మేకల నర్సింగ్,గార్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాజీ జడ్పీటీసీ కి పరామర్శ

**(ఎలుక భగవాన్, ప్రజాతీర్పు,ఎండపల్లి) ఏప్రిల్ 15**



జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యురాలు వ్యాళ్ల అనిత దేవేందర్ రెడ్డి అత్తమ్మ వ్యాళ్ల వజ్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగ్రామం ఎండపల్లి మండలంలోని ముంజపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఏలేటి కృష్ణారెడ్డి, నాయకులు మారం జలంధర్ రెడ్డి, గాజుల మల్లేశం, పడిదం వెంకటేష్, కోమటిరెడ్డి సంజీవరెడ్డి తదితరులున్నారు.



## కల్వకోల్‌లో చిన్న అంజయ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు -- ముగ్గు కార్యక్రమం ఘనంగా

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.15**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో అర్హత గల లబ్ధిదారుడు అరడి చిన్న అంజయ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు వద్ద సంప్రదాయబద్ధంగా ముగ్గు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డ్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ముఖ్యంగా సాయిని గోపాల్ రెడ్డి, అరటి కుమార్,తిరుమల యాదయ్య,జంపుల భారతమ్మ,పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్, బక్కని రవి మాదిగ,అరటి వెంకటేష్, గుర్రంపల్లి నరసింహ, రామచంద్రి, లబ్ధిదారుడు చిన్న అంజయ్య,లక్ష్మమ్మ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ఇటువంటి పథకాలు ఎంతో ఉపయోగకరమని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌కు ఘన సన్మానం

**సూర్యాపేట ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**

హుజూర్ నగర్ పట్టణంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా నూతనంగా ఎన్నికైన జక్కుల వీరయ్య యాదవ్‌ను లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్ రెడ్డి(25వ వార్డు కౌన్సిలర్)మూడో వ వార్డు కౌన్సిలర్ సులవ చంద్రశేఖర్ మరియు లారీ అసోసియేషన్ నాయకులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా జక్కుల వీరయ్య యాదవ్‌కు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఆయన సాధించిన విజయం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలోనూ, సామాజిక సేవలోనూ జక్కుల వీరయ్య యాదవ్ ముందుండి సేవలు అందించాలని కోరారు.బార్ అసోసియేషన్‌లో సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేసి, న్యాయవాదుల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.



## రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం

### విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన ఏసిపి, ఎస్ఐ

**సిద్దిపేట్ హుస్నాబాద్, ఏప్రిల్ 16 (ప్రజాతీర్పు)**

హుస్నాబాద్ పట్టణంలో స్థానిక సెయింట్ జోసెఫ్, మాంటిస్సోరి, సి.వి. రామన్ పాఠశాలల్లో బుధవారం హుస్నాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో 'అరైవ్ - ఎలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ సౌదారపు సదానందం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తల్లిదండ్రుల భద్రతలో పిల్లలు కీలక పాత్ర పోషించాలని, వారి పుట్టినరోజులకు హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వాలని ఏసీపీ సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరి అని పేర్కొన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించేటప్పుడు విద్యార్థులు చేతులు బయట పెట్టకుండా డ్రైవర్లు, క్లీనర్లు జాగ్రత్త వహించాలని ఆదేశించారు. సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ సందర్భంగా, 'తల్లిదండ్రుల పట్ల బాధ్యత' అనే అంశంపై విద్యార్థులకు వినూత్నంగా పరీక్ష నిర్వహించారు. చిన్నారుల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మారెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగూర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం..

**( టీ.చంద్రశేఖర్ ప్రజాతీర్పు బీర్పూర్) ఏప్రిల్15**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో బుధవారం "హిందూ సమ్మేళనం" కన్నుల పండుగ గా జరిగింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్)ఆధ్వర్యంలో స్థానిక ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం హిందూ సమాజం యొక్క ఐక్యతను, సంస్కృతిని చాటిచెప్పేలా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, హిందూ బంధువులతో ప్రాంగణమంతా కాషాయమయమై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.సంస్కృతే మన జీవన నాడి డాక్టర్ శిల్పా దీదీ ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ శిల్పా దీదీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హిందూ ధర్మం కేవలం ఒక మతం కాదని, అది ఒక ఉన్నతమైన జీవన విధానమని పేర్కొన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే మార్గదర్శకాలని, ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత, సామాజిక ఐక్యత సాధ్యమని" ఆమె పిలుపునిచ్చారు. జాతి ఐక్యతతోనే దేశాభివృద్ధి అఖిల భారత హిందూ జాగరణ మంచ్ సంఘటన మంత్రి పెదబల్లి దేవేందర్ ప్రధాన వక్తగా విచ్చేసి తన ధార్మిక ప్రసంగంతో అందరినీ ఉత్తేజపరిచారు. దేశం అభివృద్ధి పథంలో పయననించలంటే హిందువులందరూ కులమతాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలి.

# షార్ట్ సర్క్యూట్ తో చేతికొచ్చిన మొక్కజొన్న పంట దగ్ధం

**చిగురుమామిడి, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**



విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంట దగ్ధంమైన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో చోటు చేసుకుంది.ఇక వివరాల్లోకి వెళితే నవాబుపేట గ్రామానికి చెందిన బొల్లి సంపత్ తండ్రి లింగయ్య అనే రైతు వ్యవసాయ భూమి పక్కన ఉన్న వేరొక రైతు వ్యవసాయ భూమిలో నిర్మించిన కోళ్ల ఫారం కోసం బొల్లి సంపత్ వ్యవసాయ భూమిలో నుండి విద్యుత్ సరఫరా కరెంట్ తీగలను ఏర్పాటు చేశారు కానీ అవ్వి నామమాత్రంగానే కర్రల సాయంతో భూమి కి దగ్గరగా ఏర్పాటు చేశారు.బుధవారం మధ్యాహ్నం దాదాపు ఒంటిగంట సమయంలో సంపత్ వ్యవసాయ భూమిలో నుండి ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల రాపిడితో నిప్పు రవ్వలు ఏర్పడి మొక్కజొన్న పంటపై పడడంతో పంట కాలిపోయింది. ఇట్టి విషయాన్ని సర్పంచ్ కి చెప్పగా ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించి కలుతాన్న పంటని అర్పడం జరిగింది అని రైతు సంపత్ చెప్పడం జరిగింది, అలాగే రైతు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు.అప్పటికే పంట ఎండి కోతకు వచ్చిన దశలో వుండడంతో పూర్తిగా కాలిపోయింది.అయితే గతంలోనే పలు మార్లు విద్యుత్ శాఖ అధికారులకు కరెంటు తీగల సమస్య చెప్పినప్పటికీ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని తద్వారా ఇప్పుడు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం జరిగి పంట నష్టపోయామని రైతు తల్లిదండ్రులు లింగయ్య-లక్ష్మీ బోరున విలపిస్తున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరుతున్నారు. సంఘటన స్థలాన్ని గ్రామ జి పీ ఓ శ్రీనివాస్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, చేతికి వచ్చినపంట కరెంటు ప్రమాదం వలన క బూడిద అవ్వడం పట్ల గ్రామస్తులు రైతుకు అండగా ఉండి ప్రభుత్వం రైతుకు తగు నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.



## ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత..

- హెల్మెట్ ఉంటేనే గ్రామాల్లోకి అనుమతించండి..
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఏప్రిల్ 15**

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరు బాధ్యత అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్రామంలోకి వచ్చే వాహనాలకు హెల్మెట్ ధరిస్తేనే లోపటికి అనుమతించాలని ఈ విధంగా ప్రతి గ్రామపంచాయతీలో తీర్మానం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో నిత్యం రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని వాటిని నివారించడానికి అవగాహన ద్వారానే సాధ్యమని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో "అలైవ్ - అలైవ్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మంత్రి వివరించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మంత్రి సూచించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారు ఇద్దరు హెల్మెట్ ధరించాలని మంత్రి అన్నారు. కార్లలో ప్రయాణిస్తున్న వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని నిర్ణీత వేగాన్ని మించి వాహనాలను నడపవద్దని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రాణ నష్టాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజల భద్రత కోసం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు, భద్రతపై విద్యార్థులకు అవగాహన

**చిగురుమామిడి, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**



వాహనదారులు,యువత వాహనాలు నడిపే క్రమంలో తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్-అలీవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాలు,రోడ్డు ప్రమాదాలు,వాటి నియంత్రణ,మైనర్ డ్రైవింగ్,అతి వేగం,రాంగ్ రూట్ డ్రైవింగ్,నిర్లక్ష్యపు డ్రైవింగ్,ట్రిపుల్ రైడ్, వితౌట్ సీటు బెల్ట్ అండ్ హెల్మెట్,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వలన జరిగే అనర్థాలు,వాటి వలన చట్ట పరంగా ఎదుర్కొనే చర్యలను గురించి వివరించారు.ఈ సందర్భంగా వేర్ హెల్మెట్ డాడ్ బై వన్ ఫర్ మామ్ అండ్ మీ అను పోస్టర్ ను పాఠశాల విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డార్విన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జల్ పల్లి అంబేద్కర్ చౌరస్తాలో 135వ ఘనంగా జయంతి వేడుకలు

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.15**

మహేశ్వరం నియోజకవర్గం పరిధి బాలాపూర్ మండలం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి జల్ పల్లి సర్కిల్17. జల్ పల్లి గ్రామం అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత పీడిత ప్రజల అభివృద్ధి కోసం జీవితాన్ని దార పోసిన మహానీయుడు డాక్టర్ బీహార్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గ్రహాలకు పూలమాలలు వేసి ఇవాళ అర్పించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ ముఖ్య అతిథులుగా పాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి మరియు జల్ పల్లి డివిజన్65 అధికారులు శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబా. కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జాంగిర్ మాజీ కౌన్సిలర్లు బుడుమాల యాదగిరి. కే లక్ష్మీనారాయణ. షేక్ అఫ్జల్. బిజెపి నాయకులు గొరిగే. మల్లేష్. డి బాలరాజ్ గౌడ్.మైనారిటీ నాయకులు ఎండి సాదెక్ బాయ్. .గౌర మురళి.మామిడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ. కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఆదిలా జంగయ్య.నవీన్ గౌడ్. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వై దేవేందర్. ఇన్చార్జి వై శివకుమార్. సీనియర్ నాయకులు గద్దల రవీందర్. వై రామారావు. వై యాదగిరి. వై నరసింహ. మాజీ మండల అధ్యక్షులు జి ఆర్ దానయ్య. గ్రామ పెద్దలు వై సురేష్. వై సుదర్శన్. వై మహేందర్. మరియు యువకులు జి సురేందర్. వై జ్ఞానేశ్వర్. వై జీవన్. మంద నర్సింగ్ రావు. జె రాజు.మంద నరేందర్. వై శ్రీనాథ్ డీజే. వై సాయి కిరణ్. మంద ప్రశాంత్.వై వెంకటేష్. వై కార్తీక్. వై రోహిత్. మరియు జిహెచ్ఎంసి సిబ్బంది సూపర్వైజర్ బి కుమార్. నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు'

## పేదలకు సేవలందించడమే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 15**

పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్య సదుపాయాలకు సంబంధించిన సేవలందించడమే ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శనంలో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు తీట్ల రమేష్ బాబు పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య భార్య లక్ష్మికి గతంలో అనారోగ్యం వల్ల శస్త్ర చికిత్స ద్వారా మోకాలుపై వరకు తొలగించారు. ఆలయ ఫౌండేషన్ సిఈఓ కీర్తి నాగార్జున ద్వారా హైదరాబాద్ కు వెళ్లిన లక్ష్మికి ఇటీవల కృత్రిమ కాలు అమర్చడం జరిగింది. బుధవారం మొగిలిపాలెం వచ్చిన సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం నరహరి బసంత్ నగర్ లో పెద్ద ఆసుపత్రి కట్టించినట్లు తెలిపారు. ఉన్నత చదువులతో పాటుగా ఉపాధి కల్పనలో పెద్ద, పెద్ద కార్పొరేటు కంపెనీ ల ద్వారా ఉద్యోగ అవకాశాలకోసం క్యాంప్ లు కూడా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కృత్రిమ కాలు అమర్చడం కోసంభాధితుల పక్షాన ఫౌండేషన్ ను సంప్రదించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాస రావ్, న్యాయవాది బీజేపీ మండల శాఖ మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి లకు ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ తాట్ల తిరుపతి,కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,వార్డు సభ్యులు చెన్నబోయిన రవి,పాశం రాఘవరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి బేగరి రాజు

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు

**(వై యాదగిరి ప్రజాతీర్పు, మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.15**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడమే నిజమైన నివాళులు అన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు అన్నారు మంగళవారం సాయంత్రం మొయినాబాద్ మున్సిపాలిటీ 19 వ వార్డు అపోజిగూడలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు పాల్గొని మాట్లాడుతూ ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ఒక్కటే శరణ్యమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు భారత రాజ్యాంగం రాయడానికి ముసాయిదా కమిటీ చైర్మన్ అంబేద్కర్ నియమిస్తే రాజ్యాంగం రాయడానికి పట్టిన సమయం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని ఇలాంటి రాజ్యాంగం ఏ దేశానికి లేదని భారతదేశం అంటే లౌకిక రాజ్యం అన్ని కులాలు అన్ని మతాలు ఇక్కడ జీవించవచ్చని తెలిపారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు వ్యవస్థ నడుస్తుందని వారన్నారు 19 వాడు కౌన్సిలర్ కళ్లెం జగపతి, అప్పజిగూడ మాజీ సర్పంచ్ రాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో కష్టాలను అధిరోహించి మనకు స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రతత్వం, కల్పించారని రాజ్యాంగం రాయడం వల్ల మనం ఈరోజు స్వేచ్ఛగా ఉన్నామని ఆయన రాజ్యాంగం వల్లే మేము ప్రజాప్రతితులుగా అయ్యామని వారు గుర్తు చేశారు యువత బాబాసాహెబ్ కు ఘనమైన నివాళి అంటే అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లినప్పుడే నిజమైన ఇచ్చిన వాళ్ళం అవుతాం చదువుంటేనే సమాజంలో ఆత్మగౌరవంతో బతకవచ్చని యువత గంజాయి,మత్తు,కు బానిసలు కావద్దని చదువుకొని ప్రయోజకులు కావాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అపోజిగూడ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్, సభాధ్యక్షులు ప్రభాకర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు కుమ్మెర శ్రీకాంత్, నాయకులు నాగేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎం ప్రశాంత్ కుమార్, కె శ్రీహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల నాయకులు మాల సునీల్, గ్రామ పెద్దలు, అప్పోజిగూడ శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు

# రేపు జరుగు మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు

- వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి .
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఏప్రిల్ 15 (ప్రజా తీర్పు ):**




ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రేపు జరుగు 21 మండల కేంద్రాలు,04 మున్సిపాల్టీలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ . అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ,సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సన్న వడ్ల బోనస్,ఇతర సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు,ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. సభ ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం ముందుగా రాష్ట్ర గేయం, వినిపించాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్-అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టాలన్నారు.. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. అనంతరం వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ క్షేత్రస్థాయిలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సమస్యకు నిర్మూలనకు కృషి చేయాలని, నీటి ఎద్దడి ముందుగా గుర్తించిన పక్షంలో ప్రత్యామ్నాయ చర్యల ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలనివేసవిలో ప్రజలు ఎండలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య రక్షణ చర్యలు పాటించాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ అధికంగా ఉంటుందని ప్రజలు బయటికి వెళ్లొద్దని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బబారిన పడే అవకశాలున్నాయని, తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం చేయొద్దని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపీతో కవరు చేసుకోవాలన్నారు. తరచుగా మంచినీళ్లు త్రాగాలని సూచించారు. మజ్జిగ, నిమ్మరసం, ఉప్పు పంచదార కలిపిన ద్రావణం, ఓఆరెస్ తీసుకోవాలని తెలిపారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్లు, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా షేడ్ నెట్స్, ఓఅర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాల్లో ఎండదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివదయాల్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్, డీఎఫ్ఓ జో.జి , జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డిపిఓ యాదయ్య, ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు,ఆర్.డబ్ల్యూ.ఎస్ మిషన్ భగీరథ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం

**భైంసా, ఏప్రిల్15 (ప్రజాతీర్పు)**

ఇటీవలే ఎన్నుకోబడ్డ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గానికి బుధవారం మండల బీజేపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా అధ్యక్షులు సునీల్ జోందలే ప్రజాపక్షం రిపోర్టర్, ఉపాధ్యక్షులు సోన్ కాంబ్లె తెలంగాణ వెన్నెల వాక్కురిపోర్టర్, కార్యదర్శి రమేష్ ఆంధ్రప్రభ రిపోర్టర్, సంయుక్త కార్యదర్శి శరత్, పోరు తెలంగాణ రిపోర్టర్ లను సన్మానించిన తధనంతరం సభ్యులైన మురళి గౌడ్ ప్రజాదర్బార్ రిపోర్టర్, మల్లేష్ ప్రజాదర్బార్ రిపోర్టర్,జాదవ్ నాగేష్ ప్రైమ్ న్యూస్, ఛానల్,బషీర్ మున్సిఫ్,రిపోర్టర్ ,విజయ్ విజన్ ఆంధ్ర రిపోర్టర్, దుర్గాప్రసాద సూర్య రిపోర్టర్లను,సన్మానించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు సునీల్, సభ్యులు మాట్లాడుతూ నిస్వార్థంగా పని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిరుపేదల సమస్యలను అధికారుల వరకు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఐక్యంగా ఉండి తమ కార్యాచరణను ముందుకెళ్తామని పేర్కొన్నారు. తమకు అందరూ సహకరాలు అవసరమనివెల్లడించారు. అనంతరం బీజేపి నాయకులు మాట్లాడుతూ తమ విధికి వన్నె తీసుకుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం నుండి ఏదైనా పథకాలు ఏవైనా అందియ్యడానికి స్థానిక ఎమ్మెల్యే చొరవతో తప్పకుండా ప్రభుత్వ ప్రతి ఫలాన్ని చేకూర్చేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు ధర్మపురి సుదర్శన్,తాటివార్ రమేష్,వరగంటి జీవన్,గ్రామ ఉప సర్పంచ్ సాయి, బీజేపి మండల సోషల్ మీడియా కన్వీనర్ దర్బార్ నరేష్,విట్టల్, దాతత్రి తదితరులు పాల్గొన్నారు.



## రైతు వేదికలో రసాభాస.. నేతల మధ్య వాగ్వాదం

**మెదక్, ఏప్రిల్ 15 (ప్రజా తీర్పు ):**

ప్రోటోకాల్ పై రగడ కౌడిపల్లి మండల కేంద్రంలో ఉద్రిక్తత, మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల సమావేశంలో రసాభాస ప్రోటోకాల్ పై రగడ చోటుచేసుకున్నాయి టిఆర్ఎస్ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్దిద్వాదం. స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ బీఆర్ఎస్ నాయకుడు దుర్గా రెడ్డి మధ్య మాటల యుద్ధం హుటాహుటిన ప్రభుత్వ కర్యక్రమాలు ఎలానిర్వహిస్తారని కృష్ణా గౌడ్ మండిపడటంతో ఒక్కసారిగా వేడెక్కిన సమావేశం. ఇరు వర్గాల వాదనలతో సభ ప్రాంగణం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి కలగజేసుకొని ఇరువర్గాలను శాంతింప చేసింది. మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో బుధవారం రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు సమావేశ ప్రారంభంలో స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ప్రోటోకాల్ ప్రకారం ఎంపీడీవో శ్రీనివాస్ సభా వేదిక పైకి ఆహ్వానించారూ దీంతో సర్పంచ్ కృష్ణ గౌడ్ వేదికపైకి చేరుకోగానే కౌడిపల్లి గ్రామానికి చెందిన దుర్గా రెడ్డి సర్పంచ్ కృష్ణ గౌడ్ ని వేదిక పైకి ఎలా ఆహ్వానిస్తారని ప్రశ్నించగా నీవు ఏ ప్రోటోకాల్ ప్రకారం ఏ హోదాలో అడుగుతున్నావని దుర్గారెడ్డిని సర్పంచ్ కృష్ణ గౌడ్ గట్టిగా నిలదీశారు దీంతో ఒక్కసారిగా రైతు వేదిక రస బసాగా మారింది. స్థానిక సర్పంచికి ప్రోగ్రాం గురించి ఆలస్యంగా సమాచారం అందించడం సరికాదన్నారు ఇరు వర్గాల వాదనలతో రైతు వేదిక దద్దరిల్లింది స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి కలగజేసుకొని ఇరువురిని శాంతింప చేసింది ఇవి రాజకీయ సమావేశం కాదని సభా సాంప్రదాయాలను అందరూ గౌరవించాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి ప్రోటోకాల్ ఉంటుందని అది అందరూ పాటించాలని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఆయా గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ డిఎల్ పి ఓ సాయి బాబా హౌసింగ్ డిఇ ప్రభు ఏఈ అభిషేక్ ఎస్సై అమర్ ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## నారీశక్తి తో నవభారతాన్ని నిర్మిస్తున్న మోదీ ప్రభుత్వం

**బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ**

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 15

దశాబ్దాల నిరీక్షణకు స్వస్తి పలుకుతూ , నారీ శక్తివందన్ అధినియం ద్వారా ఆడబిడ్డలకు అపురూప కానుక అందించి మోదీ ప్రభుత్వం నవ భారతాన్ని నిర్మిస్తుందని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ అన్నారు. ఏప్రిల్ 16 న పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియం బిల్లును ప్రవేశపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి మహిళా మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల నుండి పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా మార్క్ ఫెడ్ వరకు స్కూటీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి , నగర మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల నెరవేరే సమయం వచ్చిందన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన ఏ పార్టీ కూడా మహిళల సంక్షేమం , అభివృద్ధి కోసం ఆలోచన చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. అలాగే మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడానికి, 33 శాతం రిజర్వేషన్లు అందించే చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. చారిత్రాక నారి శక్తి వందన్ అధినియం బిల్లుతో మహిళలకు దేశ ప్రధాని పెద్ద గిఫ్ట్ ఇవ్వబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ దేశ శిల్ప నిర్మల రెడ్డి కోలగని స్వర్ణ వరాల జ్యోతి సాధవేని లావణ్య కర్రె పద్మ శ్వేత ప్రభావతి గాజిరమ పొన్నం లక్ష్మి, నాంపల్లి రేణుక పెద్దపల్లి శ్రీలేఖ ఎన్నం లక్ష్మి సరస్వతి సుమ రమణారెడ్డి సాయిని మల్లేశం గుజ్జ శ్రీనివాసరావు శశిధర్ బీజేవైఎం సంపత్ గుగ్గిళ్ళ రమేష్ సత్యనారాయణ రెడ్డి సోమిరెడ్డి వేణు సునీత స్వప్న లావణ్య రెడ్డి చైతన్య నరేడ్ల ప్రవీణ్ చంద్ర బండారి వేణు చంద్రిక వివిధ డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 15:**



వేములవాడ పురపాలక సంఘం కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు అధికారులు నోటఫికేషన్ విడుదల చేశారు మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక అనుభవం కలిగిన కేటగిరి నుంచి ఇద్దరు క్రిస్టియన్ లేదా ముస్లిం ఇతర మైనార్టీ వర్గం నుంచి ఇద్దరు చొప్పున కో ఆప్షన్ సభ్యులు ఎన్నికకు ఈనెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ సూచించారు ప్రతి కేటగిరి నుంచి ఒక మహిళను ఎన్నుకుంటారని ఆయన వెల్లడించారు.




## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్, ఏప్రిల్ 15 (ప్రజా తీర్పు ):**

బుధవారం చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే సందర్భంగా మెదక్ మండలంలోని ముక్త భూపతిపూర్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లల సైతం వాహనాల మీద తీసుకెళ్లేటప్పుడు హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పక ధరించాలని అన్నారు. మైనర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ ఓవర్ స్పీడ్ వాటి జోలికి పోవద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోహెడలో రహదారి భద్రతపై విద్యార్థుల మానవహారం




**కోహెడ, ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**

సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ ల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్త లోబుధవారం రహదారి భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన " అర్రైవ్ అలైవ్ " రోడ్ సేఫ్టీలో భాగంగా స్థానిక శ్రీ అధర్వ పాఠశాల విద్యార్థులచే మానవహారం నిర్వహించి, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కోహెడ పోలీస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం మైనర్ లు బండి నడపడం చట్టరీత్యా నేరమని అన్నారు. మైనర్లు వాహనం నడిపి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. పిల్లలు తమ తల్లిదండ్రులకు లేఖ గురించి వివరిస్తూ "నాన్న నాకు దయచేసి హెల్మెట్ కొనివ్వండి, అమ్మకు హెల్మెట్ కొనివ్వండి" అని చెప్పాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులచే రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీఅధర్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, కమిటి సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ఎల్లారెడ్డిపేట గ్రామం

**సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 (ప్రజాతీర్పు)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామం సమస్యల వలన చిక్కుకున్నది గ్రామస్తుల కొంతమంది ఆరోపించారు. గ్రామంలోని వివిధ కాలనీలో విద్యుత్ దీపాలు లేవని స్థానిక కాలనీవాసులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆరోపించారు. ప్రతి ఏటా ఇంటి పన్ను కాల పరిమితి కంటే ముందే అడ్వాన్స్ టాక్స్ వాసు చేస్తున్నారని అన్నారు. నల్ల బిల్లు10%,విద్యుత్తు వీధి లీట్లు 10%, గ్రంధాలయం బిల్లు08%,డ్రైనేజి బిల్లు 10%,చెల్లిస్తున్నామని,విద్యుత్ దీపాలు లేవని, డ్రైనేజీ శుభ్రత లేక రోగాల బారిన పడుతున్నామని,ప్రతిరోజు చెత్త ట్రాక్టర్ సరైన సమయానికి రాక రోడ్లమీద ఇష్టం వచ్చినట్లు చెత్తాచెదానం పారేస్తున్నారని, సర్పంచ్ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే గ్రామంలో రోడ్ల పైన విపరీతమైన ప్లాస్టిక్ కవర్లు పారేసి పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారు.మటన్ మార్కెట్ లో మురికి కాలువ పూర్తిగా నిండిపోయి కంపు కొడుతుందని ఆ కాలనీవాసులు ఆరోపించారు. పలు ఇండ్ల సముదాయాల మధ్యలో కొంతమంది వ్యక్తులకు సంబంధించినటువంటి కమర్షియల్ ఇండ్ల స్థలాలు ఖాళీగా ఉండడంతో చుట్టుపక్కల ఉన్న ఇంటిలోని వ్యక్తులు ఆ స్థలంలో చెత్తాచెదారం వేదంతో దోమలు, ఈగలు,పందులు, పెరగడంతో విసర్జనలు వ్యాపించే అవకాశం ఉందన్నారు. వేసవికాలంలో మంచినీటి ఎద్దడితో పలు కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటే, 9,10, 11 కాలనీలో మిషన్ భగీరథ నీరు రోడ్లపైనే వృధాగా పోతుంది. ప్రతి శుక్రవారం జరిగే వారసంతలు సరైన వసతులు లేక నలుమూల గ్రామాల నుంచి వచ్చి కూరగాయలు అమ్ముకునే వారికి మూత్రశాల లేక ఎక్కడ చీకటి ఉంటే అక్కడే మూత్ర మల విసర్జన చేస్తున్నారు. ఎమ్మార్వో, ఎంపీడీవో,ఎంఈఓ కార్యాలయాలతో పాటు కొన్ని కార్యాలయాలు చుట్టూ చెత్త చెదారం పేరుకపోవడంతో పలు సమస్యలకై ఆ కార్యానికి వచ్చే మండల ప్రజలు పారిశుధ్యం వైపల్యం ఉందని ఆరోపించారు. ఇక శనివారం గొర్ల,మేకల అంగడి చూస్తే అక్కడ ఎలాంటి వసతులు లేకపోవడంతో అంతా అంగడిగానే మారింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలు వలయంలో ఎల్లారెడ్డిపేట గ్రామం సమస్యల వలయంగా మారింది. మరి సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి లు ఇప్పటికైనా స్పందించకుంటే జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020